
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 02, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు



16వ పేజీలో...

### ఉత్సవాలకు ముస్తాబవుతున్న

# చెర్వుగట్టు

### ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్న కలెక్టర్, అధికారులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 2025 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 2 నుండి 9 వరకు జరుగనున్న నేపథ్యంలో ఉత్సవాల





# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

2 లో..

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

భువనగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.



8వ పేజీలో...

# నల్లగొండ జిల్లాలో ఆపరేషన్ స్మైల్‌శ్రీ ద్వారా 99 మంది బాలకార్మికులకు విముక్తి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



2వ పేజీలో...

# జిల్లా కాంగ్రెస్‌లో అసంతృప్తి ఎమ్మెల్యేల భేటీలో ఐలయ్యపేరు

- ఇదంతా బీఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగమన్న బీర్ల
- దుష్ప్రచారంపై సైబర్‌క్రైమ్‌కు ఫిర్యాదు చేసిన బీర్ల అనుచరులు

భువనగిరి, ప్రభాతవార్త : రాష్ట్ర క్యాబినెట్‌లో కీలకమంత్రితో తమకు విభేదాలు తలెత్తుతున్నాయంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా ఓ ఫామ్‌హౌస్‌లో భేటీ అయ్యారన్న వార్తలు జిల్లా కాంగ్రెస్‌లో అలజడి సృష్టించాయి. 10 మంది ఎమ్మెల్యే రహస్యభేటీ ప్రచారంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

# నీటి ఎద్దటిపై.. ముందస్తు చర్యలు



2 లో..

## ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్

- గ్రామాల్లో పరిశీలిస్తున్న అధికారులు
- వేసవిలో నీటి సమస్యను అధిగమించే దిశగా చర్యలు
- ఈనెల 10 వరకు కొనసాగనున్న స్పెషల్ డ్రైవ్

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** వేసవి కాలము సమీపిస్తుంది. ఇప్పటికే ఉదయం వేళల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రోజురోజుకూ వాతావరణంలో మార్పు వస్తూ ఉష్ణోగ్రతలు సైతం పెరుగుతుండడంతో వేసవిలో ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది. పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు శనివారం నుండి గ్రామాల్లో క్షేత్ర పర్యటన ప్రారంభించారు. ఎక్కడ నీటి సమస్య ఉందో అక్కడికి వెళ్లి పరిశీలిస్తున్నారు. బోర్లు పనిచేస్తున్నాయా లేదా చూస్తున్నారు. చేతి పంపులు పనిచేసే విషయమై ఆరా తీస్తున్నారు. ఎక్కడ చేతి పంపులు పనిచేయకపోయినా వెంటనే మరమ్మతులు జరిపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా గ్రామాల్లో ఎన్ని చేతిపంపులు ఉన్నాయి, విద్యుత్ మోటార్ల పరిస్థితి, మంచినీటి ట్యాంకుల నుండి నీరు సక్రమంగా సరఫరా అవుతుందా ఎన్ని ట్యాపులు ఉన్నాయి తదితర అంశాలను సేకరిస్తున్నారు. ఈనెల 10 వరకు స్పెషల్ డ్రైవ్ గ్రామాల్లో కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# నీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా గ్రామాల్లో పర్యటించి మంచినీటి సమస్యను తెలుసుకుంటున్నారు. ఇప్పటినుండి జాగ్రత్తలు చేపడితే రానున్న వేసవిలో ప్రజలను తాగునీటి సమస్య నుండి గట్టెక్కించవచ్చని అధికారులు భావిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 1350 మంచినీటి ట్యాంకులు ఉన్నాయి. 3150 చేతి పంపులు ఉన్నాయి. మూడు శాఖల అధికారులు కమిటీగా ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈనెల పది లోపు వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు నివేదికలను పంపనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. మిషన్ భగీరథ నీరు కూడా గ్రామాల్లో సరఫరా అవుతుంది. మిషన్ భగీరథ ట్యాంకుల పరిస్థితిని పరిశీలిస్తున్నారు. పైపులైన్లు ఎక్కడైనా లీకేజీ అవుతున్నాయా తెలుసుకుంటున్నారు. రానున్న వేసవిలో మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు ఇప్పటినుండే చర్యలు చేపట్టారు. గత సంవత్సరం వేసవిలో తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొన్న ప్రజలు రానున్న వేసవిలో ఇబ్బందులు పడవద్దని ముందు జాగ్రత్తగా అధికారులు మేల్కొన్నారు. ముఖ్యంగా ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి సూచనలు సలహాలు ఇస్తున్నారు. వేసవిలో పశువులు సైతం ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల్లో పశువులు వేసవిలో నీరు తాగినందుకు నీటి తొట్లను నిర్మించారు. చాలా గ్రామాల్లో నీటి తొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. చెత్తాచెదారము నీటి తొట్లలో నిండిపోయింది. పంచాయతీ లు ఈ నీటితోట్లను నిర్వహిస్తున్నారు. వేసవిలో పశువులకు తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు నీటితోట్లను సైతం శుభ్రం చేసి పశువులకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. వేసవి వచ్చిందంటే భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో చెరువులు బావులు కుంటలు ఎండిపోతాయి. ఈ క్రమంలో బోర్లలో సైతం నీటిమట్టం తగ్గి మంచినీటి ట్యాంకులు నిండవు. ఇళ్లకు సరిపడ నీరు సరఫరా కాకపోతే ప్రజల నుండి అధికారులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఈ నేపథ్యంలో ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంటలు సైతం రానున్న వేసవిలో తీయనున్నారు. ఇంకుడుగుంతలతో ప్రయోజనం ఉండడంతో ఈజీఎస్ అధికారు లు ప్రత్యేక దృష్టి సారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు తీసేందుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. వేసవిలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ఎన్ని రకాల చర్యలు తీసుకోవాలో వివిధ కోణాల నుండి అధికారులు చర్యలు చేపట్టారు.




## జిల్లా కాంగ్రెస్‌లో అసంతృప్తి ఎమ్మెల్యేల భేటీలో ఐలయ్యపేరు

(మొదటి పేజీ తరువాయి..)

పేరు ఉన్నట్లు సామాజిక మాధ్యమాలతో పాటు సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై ఘాటైన విమర్శలు సంధించారు. ఇదంతా బీఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీర్ల అయిలయ్య కొట్టి పారేశారు. జిల్లా మంత్రుల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చి దద్దడంలో దూసుకుపోతుంటే తన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక బీఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగా దుష్ప్రచారాన్ని చేస్తున్నారని, ఇటువంటి వారికి తగిన సమయంలో తగిన గుణపాఠం చెపుతానని ఆయన నిప్పులు చెరిగారు. ఇదిలా ఉండగా ... జిల్లా కాంగ్రెస్‌లో ఎటువంటి అలజడులు లేకుండా గత సంవత్సర కాలంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుని వెళ్తున్న తరుణంలో ఒక క్యాబినెట్ మంత్రితో అసంతృప్తి నెలకొందని, పది మంది ఎమ్మెల్యేలు రాజధానికి సమీపంలో శుక్రవారం రాత్రి ఒక ఫామ్‌హౌస్‌లో రహస్య భేటీ అయినట్లు ప్రధాన మీడియా సాధనాలతో పాటు సోషల్ మీడియాలో విస్తృతంగా జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు బీర్ల అయిలయ్య అనుచరవర్గం సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో బీర్ల అయిలయ్యపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా ... ప్రచార మాధ్యమాల్లో వస్తున్న వివరాలనే తాము సోషల్ మీడియాలో పెడితే తప్పేంటని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నారు. రాష్ట్ర స్థాయిలో తీవ్ర అలజడి సృష్టించిన ఎమ్మెల్యేల రహస్య భేటీ ప్రచారంపై నిగ్గు తేల్చేందుకు ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సి న చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులకు జిల్లాలో 17 మండలాలకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎలక్షన్స్ సెల్ సూపరిండెండెంట్ శ్రీనివాసరెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో ఉన్నత విద్యను అభ్యసించాలి : ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్

చౌటుప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించేలా క్రమశిక్షణతో ముందుకు సాగాలని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ అన్నారు. స్థానిక అన్నా మెమోరియల్ స్కూల్‌లో శనివారం డ్రగ్స్, గాంజా, అసాంఘిక కార్యక్రమాల నివారణ కోసం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని, అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎన్ఎబి ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్, ఎస్ఐ యాదగిరి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.



## విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం సబ్ పోస్టాఫీసులో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శ్రీరామదాసును శనివారం ఉద్యోగులు ఘనంగాసత్కరించారు. ఆయన గీత 46 సం.రాలుగా విధి నిర్వాహణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ ఎపిఎం శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలన్నారు. పోస్టు మాస్టర్ వెంకటేశ్వర్లు, నర్సింహా, సత్యనారాయణ, ఉద్యోగులు తదితరులున్నారు.

## నూతన ఎంపిటిసి స్థానం కోసం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమ్కాపురం ఎంపిటిసి పరిధి నుంచి రాచకొండ, కడీలబావితండా, తుంబావితండ, వెంకంబావితండాలను కలిపి నూతన ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా గ్రామాల నాయకులు శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయా తండాల నాయకులు మాట్లాడుతూ తాము గుడిమల్కాపురంకు వెళ్లాలంటే సుమారు 33 కిలో మీటర్ల దూరం ఉందని, సదరు తండాలను కలుపుకుని నూతన ఎంపిటిసి స్థానాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నె నర్సి రెడ్డి, గోవర్ధన్,



రవీందర్, వాంకుడోతు బుజ్జి, కె.శ్రీను, రామచందర్, సందీప్, బాలు నాయక్, గోవర్ధన్ నాయక్, శ్రీను, కె.శ్రీను, లింగానాయక్ తదితరులున్నారు. రమేష్ నాయక్, రవీందర్ నాయక్, ప్రజ్ఞా నాయక్, లచ్చు నాయక్, నాగరాజు, కె.శ్రీను, మోతీయా నాయక్, రాజు నాయక్, గన్నా నాయక్, సిద్దు నాయక్ తదితరులున్నారు.

## సంఘటితతంతోనే చేనేతల సమస్యలు పరిష్కారం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

సంఘటితంగా ఉండటంతోనే చేనేతల సమస్యలు పరిష్కారమౌతాని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్‌లు అన్నారు. పుట్టపాక పద్మశాలి కుల సంఘం సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయాలను తెలియపర్చుతూ ఏకాభిప్రాయంతోనే రెండు సంఘాలను ఏకం చేసి ఒకే సంఘంగా ఏర్పాటు చేయడంతో ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ మేరకు సమావేశాన్ని ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచు సామల భాస్కర్, గజం సత్యనారాయణ, సామల విజయలక్ష్మీ, గజం పుష్పలత, చింతకింది శ్రీధర్, శ్రీరామ్ సత్తయ్య, గుండు ప్రసాద్, కూరపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల దొంగల ముఠా అరెస్ట్

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

నల్గొండ, సూర్యాపేట,సైబరాబాద్ జిల్లాల్లోని వివిధ గ్రామాల నుంచి మేకలు,గొర్రెలను దొంగిలించే పేరు మోసిన ముఠాకు చెందిన పలు చోరీ కేసులను ఆత్మకూర్(ఎం) పోలీసులు విజయవంతంగా గుర్తించి ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేయగా,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని చౌటుప్పల్ ఏసిపి పి.మధుసూధన్ రెడ్డి తెలిపారు.శనివారం ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు.1).సంపంగి వెంకటేష్ నరేంద్ర(26) వృత్తిడ్రైవర్, నల్గొండ జిల్లా,అనుముల మండలం ,ఇబ్రహీంపట్నం గ్రామం,2).రావుల శి వ రాజు(23),వృత్తి ఆటో మెకానిక్, హైదరాబాద్, మియపూర్, మనేగూడ, 3).వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేముల శ్రీనివాస్ (42),వృత్తి లారి డ్రైవర్, నల్గొండ జిల్లా,మునుగోడు మండలం,గుడాపూర్ గ్రామం,4).అమ్ములూరి విజయ్ (20),వృత్తి పెట్రోల్ బంక్ వర్కర్, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్, గురజాల మండలం డైడా గ్రామం,5)సంపంగి వెంకన్న(56),వృత్తి లేబర్, నల్గొండ జిల్లా,అనుముల మండలం, ఇబ్రహీంపట్నం గ్రామం వీరితో పాటు పరారీలో ఉన్న నింధితులు 6)సంపంగి శారదా,7).కనుకుల నందిని లు జల్సా లకు అలవాటు పడ్డారని తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో కొన్ని నెలలుగా మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పశువులను టార్గెట్ గా చేసుకుని ఈ ముఠా వరుస చోరీలకు పాల్పడుతోందన్నారు.కూరెళ్ల గ్రామంలో మేకలు,గొర్రెలను దొంగలించినట్లు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు రావడంతో మండలంలోని ఖప్రాయిపల్లి గ్రామ సమీపంలో వాహనలను తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి మారుతీ సుజుకి బాలెనో(టి ఎస్08జి పి 2198) కార్లును విచారించగా కారు వెనక భాగంలో సీట్లను తొలగించి ఉండడం, మేకల గొర్రెల పేడను గమనించి కారులో ఉన్న ఆ నలుగురు వ్యక్తులను ప్రశ్నించగా వారి మాటల్లో కదలికలలో అనుమానాస్పదంగా ఉండడంతో ఆ నలుగురిని అదుపులోకి తీసుకొని



విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది.వారు వివిధ జిల్లాల్లో 05 దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు. ప్రస్తుతం నిందితుల నుండి రూ 46,000 వేల రూపాయల నగదు, 01 గొర్రె పిల్ల,నేరాలకు ఉపయోగించిన వాహనాలు 2 కార్లు స్విఫ్ట్ వివిక్స్ఐ (ఏపీ09బిక్యూ3128), పల్సర్ బైక్ ఒకటి (ఏపీ39ఎల్ఎల్1211),04 మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.గ్రామాల్లోని పశువుల షెడ్లు,ఎవరూ లేని పశువులపై ఈ ముఠా అర్ధరాత్రి వేళల్లో దాడి చేస్తూ,సులువైన లక్షయలను గుర్తించేందుకు మోటార్ సైకిళ్లపై రెక్కీ నిర్వహించి చోరీకి గురైన మేకలు,గొర్రెలను కార్లలో ఎక్కించి సురక్షిత గృహానికి తరలించి,ఎవరికి అనుమానం రాకుండా నిందితులు దొంగిలించిన పశువులను స్థానిక మార్కెట్లో తక్కువ ధరకు మారు బేరానికి అమ్ముతారని తెలిపారు. మేకలను గొర్రెలను దొంగలించి సంతలో అమ్మి వచ్చిన ఆదాయాన్ని వ్యక్తిగత ఖర్చులకు,విరామ కార్యక్రమాలకు వినియోగించే వారని ఉన్నారు. మిగతా పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పశువుల దొంగతనాలకు సంబం ధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.శ్రీ నేతృత్వంలో విజయ వంతమైన ఆపరేషన్ జరిగిందని ఈ ఆపరేషన్ లో జి.సుధీర్ బాబు,పోలీస్ కమిషనర్ శ్రీ మార్గదర్శకత్వం తోఎమ్ రాజేష్ చంద్ర, ఎన్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు(ఎం )ఎస్సై ఎస్.కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే సాగర్ నియోజకవర్గ అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:** బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో హాలియా పట్టణంలోని మినీ స్టేడియం అభివృద్ధి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో నేను తీసుకువచ్చిన నిధులనే ప్రారంభోత్సవం చేశారు తప్ప మీరు కొత్తగా నిధులు తెచ్చింది ఏమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పై ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. హాలియా,నందికొండ మున్సి పాలిటీలలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్ పథకం కింద 59 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని, అందులో హాలియా మున్సిపాలిటీ 15 కోట్లు ,నందికొండ మున్సిపాలిటీ 44 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందన్నారు. ఆయ నిధులతో మంచి నీటీ ట్యాంకులు నిర్మాణంతో పాటు 100 కిలోమీటర్ల మేరా వాటర్ పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఆగిపోయిన పనులన్నీ వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్,



పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరకుల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు, యూత్ అధ్యక్షులు సైదా చారి, బిఆర్ఎస్ నాయకులు బందిలి సైదులు, రావుల లింగయ్య, మాలే ధర్మారెడ్డి, బొమ్మిశెట్టి ఆంజనేయులు, యడవెల్లి నాగరాజు, జానపాటి యల్లయ్య, మారేపాక మల్లేష్ (గాయత్రి ట్రావెల్స్), నగేష్, వంశీ, అజయ్, భాస్కర్,గుండ్ల సాయి కుమార్, శ్రవణ్, మహేష్ ,చిట్టీమల్ల శివ, ఐతబోయినా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాల శివయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:** హాలియా మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోనాల శివయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో శనివారం వారి నివాసంలో సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరకుల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు, యూత్ అధ్యక్షులు సైదా చారి, బిఆర్ఎస్ నాయకులు బందిలి సైదులు, రావుల లింగయ్య, మాలే ధర్మారెడ్డి, బొమ్మిశెట్టి ఆంజనేయులు, యడవెల్లి నాగరాజు, జానపాటి యల్లయ్య, మారేపాక మల్లేష్ (గాయత్రి ట్రావెల్స్), నగేష్, వంశీ, అజయ్, భాస్కర్,గుండ్ల సాయి కుమార్, శ్రవణ్, మహేష్ ,చిట్టీమల్ల శివ, ఐతబోయినా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య ప్రమాణాలు పెంచాలి

### ఎంఈఓ తరి రాము

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 1** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ తరి రాము అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్య అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోధన శిక్షణ తీసుకున్న ఉత్తమ ఉపాధ్యాయు లతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు గణేశ్వరి వారి తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు 5000 రూపాయలతో తయారు చేసిన బ్యాడ్జీలు బెల్టులను విద్యార్థులకు అందజేశారు .అనంతరం పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన అటెండర్ నీలమ్మను శాలువా పూలమాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శేషు ఉపాధ్యాయులు రమణి యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*పెద్దవూర ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మండలం లో గుర్తుతెలియని మగ మనిషి గత కొన్ని నెలల నుండి పెద్దవూర, నాగార్జున సాగర్ ఏరియా లో మతిస్థిమితం లేకుండా తిరుగు తూ ఉన్న బెగ్గింగ్ చేసుకునే వ్యక్తి, వయసు అందాదా 58 సంవత్సరాలు, తేదీ. 29.01.2025 న మధ్యాహ్నం సమయంలో అపస్మారక స్థితిలో పెద్దవూర వై జంక్షన్ దగ్గరలో హైవే రోడ్డు పక్కన పడి ఉండగా, అతన్ని వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ లో నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రికి తరలించగా, అక్కడ అతడు చికిత్స పొందుతూ తేది 30.01.2025 న మరణించినాడు. అతని శవాన్ని నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని మార్చ్యూరి రూమ్ కి తరలించడం జరిగింది. ఎవరైనా ఇతని శవాన్ని గుర్తుపట్టినట్లయితే అట్టి విషయాన్ని ఎస్సై పెద్దవూర 8712670198, స్టేషన్ రైటర్ కిషన్ నాయక్, 9700125494, సీఐ నాగార్జునసాగర్ 8712670153 లకు తెలియజేయగలరు.

# బస్సు ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

*రామన్నపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ఆర్టిసి బస్సు వేగంగా నడపడంతో ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శనివారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. బాధితుని సోదరుడు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మన్యం శంకర్ రెడ్డి రోజు లాగానే ఐడియల్ ఫ్యాక్టరీలో డ్యూటీ చేయడానికి స్కూటీపై వెళుతుండగా పొగ మంచు కమ్ముకొని ఉండడంతో ఎదురుగా ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీ కొట్టింది. దీంతో మన్యం శంకర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బాధిత సోదరుడు సత్తిరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు.

# రోడ్డుపై బోల్తాపడ్డ రంగు డబ్బాలతో వెళ్తున్న వాహనం

*బీబీనగర్ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పూసల గోదాముల వద్ద హైదరాబాదు నుండి రంగు డబ్బాల లోడుతో వరంగల్ వైపు వెళుతున్న మినీ డీసీఎం వాహనం శనివారం సాయంత్రం రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో రంగు డబ్బాలు చెల్లాచెదురుగా పడడంతో రాకపోగాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు వాహనాలను సర్వీస్ రోడ్ మీదుగా దారి మళ్ళించారు. రోడ్డుకు అడ్డంగా పడిన వాహనాన్ని తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# బావిలో జారిపడి వ్యక్తి మృతి



**చింతపల్లి,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు బావిలో జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు ,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఆవుల అశోక్(50) అనే వ్యక్తి గ్రామంలోని వెంకట్‌రెడ్డి తోటలో గత 5 సంవత్సరాలుగా కూలి పని చేస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా,వ్యవసాయ మోటార్ మరమ్మత్తులకు గురికావడంతో బావిలోకి దిగే తరుణంలో జారిపడి అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108 సహాయంతో మాల్ వెంకటేశ్వర్ నగర్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతునికి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఇట్టి విషయంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ యాదయ్య తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

*కోదాడ , ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025 26 లో కార్పొరేట్ పెద్దలకు రాయితీలు కల్పించి పేద ప్రజలపై పన్నుల భారం మోపినట్లు ఉందని, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు శనివారం పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్లో మోడీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు అని చెప్పి మనుషుల మధ్య అంతరాలు పెంచే బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు కల్పించి పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించా రన్నారు. వ్యవసాయ రంగానికి కంటిచూపు చర్యంగా బడ్జెట్లో కేటాయించా రని వారు విమర్శించారు ప్రతి సంవత్సరం బడ్జెట్ అంకెలు పెంచు తున్నప్పటికీ కేటాయింపుల్లో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగు తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ రంగానికి నామమాత్రం



గానే కేటాయింపులు కంటి చూపు చర్యలు మాత్రమేనని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వర రావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు దేవరం వెంకటరెడ్డి సిపిఎం పట్టణ నాయకులు అడ్వకేట్ వి. రంగారావు ఏనుగుల వీరాంజనేయులు పట్టణ నాయకులు దాసరి శ్రీను నాయకులు లక్ష్మీనారాయణ బాబు. జానీ మియా వీరబాబు నాగయ్య పాపాచారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# అంకెల గారడీల కేంద్ర ప్రభుత్వం



**చిలుకూరు ఫిబ్రవరి I ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీలా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహారావు అన్నారు స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడ్జెట్లో విద్య వైద్యం నిరుద్యోగం ఉపాధి అవకాశాల కొరకు బడ్జెట్లో రైతన్ననికి ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు బడ్జెట్లను పూర్తిగా తగ్గించి ప్రజలపై పన్నుల భారం మోపారని ఆరోపించారు ఉమ్మడి జిల్లాలో పెండింగ్లో ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపు లేదని ఆయన విమర్శించారు

# కుష్టు వ్యాధి పై అవగాహన

*నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రంలో త్రిపురవరం ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యం లో కుష్టు వ్యాధి కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,గురుకుల పాఠశాలలో కుష్టు వ్యాధిపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కుష్టు వ్యాధిని త్వరగా గుర్తించినట్లయితే ఎలాంటి అంగ ౕవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు.కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీ రియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుంది.కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మంపై, నరాలపై, కళ్ళ పైన ప్రభావం చూపిస్తుంది అన్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు శరీరంపై రాగి రంగు మచ్చలు లేదా పొడలు లావు మీరిన నొప్పితో కూడిన నరాలు కాళ్ల చేతుల కండరాలలో బలహీనత చేతులలో పాదాలలో నొప్పిగా అనిపించని పండ్లు కళ్ళు పూర్తిగా మూసుకోకపోవడం చెవితమ్మలు మందంగా మారడం ,చర్మము మరియు చెవి తమలపై మెడిసిన్ ఉండడం. ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకొని అంగవైకల్యం ఏర్పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ వ్యాధి తుమ్మడం, దగ్గర ద్వారా వ్యాపిస్తుందని, మూడు నుండి ఐదు సంవత్సరాలలో వ్యాధి వ్యాపించిన వారిలో లక్షణాలు పడతా యని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి ,స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు విజయ, సునీత, సుజాత, తనూజ ఆశాలు శ్రీలక్ష్మి, సైదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# మీట్స్ కాలేజీలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్



**చిలుకూరు ఫిబ్రవరి I ప్రభాతవార్త** మండల పరిధిలోని స్థానిక మీట్స్ కాలేజీలో శనివారం మెగా ప్లేస్మెంట్ టు డ్రైవ్ కార్యక్రమాన్ని ఈ ప్లేస్మెంట్లో ఏడు మల్టీ నేషనల్ కంపెనీలు జెకె టైర్స్ పివిఆర్ టీవీఎస్ ఇండియా మేల్ వివిధ కంపెనీల సభ్యులు పాల్గొని విద్యార్థులను వివిధ కంపెనీలకు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ ప్లేస్మెంట్లో లైవ్ కు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి వివిధ ఇంజనీరింగ్ కాలేజీల నుండి సుమారుగా 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మిట్స్ కరస్పాండెంట్ మరియు సెక్రటరీ మధిర ప్రతిరెడ్డి వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి ప్రిన్సిపాల్ కౌశవరెడ్డి ప్రిన్సిపాల్ ఇయర్స్ నర్సిరెడ్డి వివిధ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి డీఎంహెచ్వో కోటాచలం

*మునగాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా చలం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని , రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయం పాలన పాటించాలని అని, రిజిష్టర్,రికార్డ్స్ లో అప్డేట్ చేసుకోవాలని, ఆన్లైన్ సర్వీస్ అప్డేట్ చేసి ఉన్నత అధికారులకు క్షేత్రస్థాయిలో అందించాలని కోరారు. పెండింగ్ లేకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది అందు బాటులో ఉండి మాత శిశు సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు . ఎన్సీడీ నిర్వహణ మందుల పంపిణీ కార్యక్రమం హెచ్ఎం ఐ ఎస్ ప్రోటల్ ల్లో పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని, ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ఆన్లైన్ అయ్యేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని



హెచ్చరించారు, గర్భిణీ స్త్రీలను సాధారణ కాన్పుల కోసం ప్రోత్సహించాలని అందుబాటులో ఉండి సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలని సూచించారు. అత్యవసర సమయంలో మాత్రమే ఫోన్ ద్వారా సెలవు మంజూరు చేయబడతాయని మీకు ఏమైనా సెలవులు అవసరం ఉంటే ముందుగా వైద్యాదికారి ద్వారా అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మెడికల్ ఆఫీసర్ రవీందర్, రేపాల మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జయ మనోహరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కరపత్రాల ఆవిష్కరణ

*నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*



నడిగూడెం కెఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల నమోదును కోరుతూ రూపొందించిన కళాశాలలో సౌకర్యాలతో కూడిన కరపత్రాలను శనివారం కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ ఆవిష్కరించారు ఉచిత విద్య ఉచిత పుస్తకాలతో పాటు కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న ఇంటర్ ఉచిత ప్రదేశాలను 10వ తరగతి విద్యార్థులు అందుకోవాలని ఈ సందర్భంగా కోరారు కళాశాలలో నాలుగు సాధారణ కోసులతోపాటు వృత్తి విద్యా కు సంబంధించిన ఆరు గ్రూపులలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో చేరేందుకు అవకాశం ఉందన్నారు పరిసర గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి

**కోదాడ ఫిబ్రవరి I, ప్రభటవార్త:**




భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గోలి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద సంఘం నాయకులు, కుల బంధువులతో కలిసి భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల కులదైవమైన మార్కండేయ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. పద్మశాలీల ఐక్యత కోసం మార్కండేయ చేసిన కృషి అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు నక్కా చంద్రం, పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీనివాస్, గిరి ప్రసాద్, గొర్రె రాజేష్, పతంగి నరేష్, ఎలగందుల నరసింహారావు, తాటి మురళి, వనం ప్రభాకర్, రత్నాకర్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సైదులు, సురేష్, రాఘవయ్య, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని పరిశీలించిన అధికారులు



**మునగాల ఫిబ్రవరి I ప్రభాతవార్త** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల బాలికలవసతి గృహాన్ని మధ్యాహ్నం భోజన సమయంలో మండల ప్రత్యేక అధికారి శిరీష స్థానిక అధికారులతో కలిసి ఆకస్మితిక తనిఖీ చేశారు. తొలుత వసతి గృహ విద్యార్థులతో కలిసి స్థానిక అధికారులు మధ్యాహ్నం భోజనం చేశారు, అనంతరం ఆమె వసతి గృహ రికార్డులను వంటగది, డైనింగ్ హాల్,హాస్టల్ పరిసరాలను పరిశీలించారు అనంతరం ఆమె మాటాడుతూ విద్యార్థినీలకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల తరగతి గదులను వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమెతో పాటు తహసిల్దార్ వలిగొండ.ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయి

*అడ్డగూడూరు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త*

:క్రీడలు ఆడడం వల్ల క్రీడాకారుల మధ్య పోటీతత్వం పెరిగి జాతీయభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని డి.రేపాక గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏటా క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, పీఏసీఎస్ చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సోమయ్య,



విద్యాసాగర్, మాజీసర్పంచ్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, జోజి, సత్యనారాయణ, సైదులు, సందీప్ రెడ్డి, పరశురాములు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు

*రామన్నపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామంలో నెలకొని ఉన్న శివ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు నగర సంకీర్తన చేస్తూ భక్తిశ్రద్ధలతో శివాభిషేకం ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాపోలు విశ్వనాథం నిర్మాణ కమిటీ చైర్మన్ గుండు రాములు మాజీ సర్పంచ్ అబ్బం లక్ష్మీ నర్సు మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్ పున్న వెంకటేశం పద్మశాలి సంఘం



అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులతోపాటు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని ధర్నా

### ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి వినతి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టిఎఫ్ ఫీజు బకాయిల చెల్లించాలని శనివారం కళాశాల మేనేజ్మెంట్ సభ్యులతో ర్యాలీగా వెళ్లి ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో కళాశాలలను యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు, భవనాలకు అద్దెలు, అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు పలుమార్లు ప్రభుత్వములోని నాయకులకు, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, డిసెంబర్ లోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కాని ఇంతవరకు ప్రభుత్వం 5 మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన ధర్నా చేసి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మాకు 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని, అవసరమైతే కళాశాలలను



నిరవధికంగా బంద్ నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మేనేజ్మెంట్ సభ్యులు, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి (రీగీ), సీతారాం రెడ్డి (వీగీ), నాగేందర్ రెడ్డి (లీబిగీ), వెంకటేశ్వర రావు (శీగీ), నారాయణ గౌడ్ ( శిగీ), సంజీవ రెడ్డి, తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున గిశిదీలీతి ప్రెసిడెంట్ డా"సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి యాద.రామకృష్ణ , కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ రావు పరమేశ్వర్ కోశాధికారి శంకర్, దరిపల్లి ప్రవీణ్ కుమార్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ, టీమ్ సభ్యులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వచ్చిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు

## క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన కల్పించాలి

*బీబీనగర్ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*




క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, బీబీనగర్ ఎయిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని వ్యాధి లక్షణాలు ఏమైనా గుర్తిస్తే సత్వర వైద్య చికిత్స చేయించుకోవాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అశ్రద్ధ వహిస్తే అనేక నష్టాలకు దారితీస్తుందని తెలిపారు. మహిళలు పనిచేసే చోట మహిళా ఉద్యోగులు ఇతర సిబ్బంది పై లైంగిక వేధింపుల చట్టం శిక్షలు అంశాలపై అవగాహన కల్పించారు. కోర్టుకు దివ్యాంగులు వృద్ధులు ఎంతో మంది వస్తుంటారని వీరికి వెసులుబాటుగా ఉండేందుకు భువనగిరి న్యాయవాది పూర్వ రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. లింగారెడ్డి రెండు వీల్ చైర్లను అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ రమావత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినోదిని, డాక్టర్ మనీష్ లు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ , అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి. హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, జిల్లా కోర్టు ఏవో రాం కోటి, అదనపు జిల్లా కోర్టు ఏవో రాఘవరావు, న్యాయవాదులు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాల కుర్రారం చెరువులను పరిశీలించిన బిజెపి జలసాధన కమిటీ

*రాజాపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులు నింపాలని బిజెపి జల సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ సారథ్యంలో రెండవరోజు చెరువుల పరిశీలన చేశారు. జాల ,కుర్రారం గ్రామాల చెరువులని రైతులతో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గొలుసుకట్టు చెరువులోకి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు . లేని పక్షంలో రైతులతో కలిసి పెద్దఎత్తున భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూలిపోయిన కుర్రారం చెం ావు అలుగు మరమ్మతు ులకు వెంటనే చేపట్టాలని ప్రభ ుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, దిడ్డి సత్యనారాయణ, కాకల్ల నవీన్, సాధబోయిన శంకర్, చిగుళ్ల బీరప్ప, బిమగానీ శివ, ఉప్పరి మల్లేశం, మునిగంటి వెంకటేష్, చెప్పాల శ్రీశైలం, అమరాజు శ్రీనివాస్, బూరుగు వెంకట్ గౌడ్, చెల్మనపల్లి పుల్లయ్య, మాసిరెడ్డి మల్లారెడ్డి, గుర్రాల కనకయ్య, మొగిలి నారయ్య, మొగిలి నర్సింలు పాల్గొన్నారు.



## భువనగిరి



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

*వలిగొండ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బండారి శ్రావణి తండ్రి జంపయ్య కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 29,500 రూ" చెక్ ను శనివారం పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య,సత్యనారాయణ, చిలుకూరి సత్తి రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య,మచ్చగిరి గుట్ట ధర్మకర్త అమరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సాయి,రవీందర్ మైసోళ్ళ యాదగిరి,కీర్తి రమేష్, మైసోళ్ళ వినోద్,వెంపటి మచ్చ గిరి, ఎదురుగట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత భీమా చెక్ అందజేత

*వలిగొండ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కల్లూరి శంకర్ గత కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును శనివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ. శేఖర్ రెడ్డి హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మృతుని తండ్రి కల్లూరి మల్లేశం కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన పోరాడుతూ, వారి కష్టాలను తీర్చేందుకు నిరంతరం పోరాడుతూ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల నాగార్జున, సీనియర్ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

మూగజీవాల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా టేబుల్ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవ చేస్తూ, రైతులు ఆర్థిక పెరుగుదలలో పశు వైద్యుల పాత్ర అద్భుతమని అన్నారు. మూగజీవాల వైద్య సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జీవి ఏ అధ్యక్షులు సిద్ధ గొని వెంకటరమణ, కార్యదర్శి భూషబోయిన నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, జహంగీర్, ఉపేందర్, క్రాంతి రేఖ, కార్యవర్గ సభ్యులు శేఖర్, చావ్రనాజు, మల్లేష్, మహేందర్, రేణుక, సభ్యులు పాల్గొన్నారు.



# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

...గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 22మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 14వ నెల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చాలామంది తమ ఫౌండేషన్‌వద్దకు వచ్చి నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని, వారి కోరిక మేరకు వచ్చేనెల నుండి పదిమంది నిరుపేదలను పెంచి మొత్తం 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందిస్తామని తెలిపారు. దీనికోసం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 50సంవత్సరాలు పైబడి, కూతుర్లు, కుమారులు లేకుండా ఉన్నటువంటి నిరుపేదలు గాంధీజీ విద్యాసంస్థల వద్దకు వచ్చి ధరఖాస్తు చేసుకోగలని అన్నారు. తమ జీవితం ఉన్నంతకాలం గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో



ఆదర్శవంతంగా జీవిస్తామని అన్నారు. సరుకులు అందుకుంటున్న పేదలు తాము ఇచ్చే సరుకులు నెలరోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని నిరుపేదల కళ్లలో ఆనందం చూడటమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఫౌండేషన్ నిరుపేదల పక్షపాతిఅని, ప్రాణం ఉన్నంత వరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై కులవివక్షత తగదు

...పాలడుగు నాగార్జున

*మునుగోడు,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



దళితులు అనే నెపంతో మధ్యాహ్నభోజన వంట కార్మికులను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తొలగించిన ముగ్గురు మహిళలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనం వంట చేసేటటువంటి ముగ్గురు దళిత మహిళా కార్మికుల ను దళితులు అనే నెపంతో తొలగించడం ముమ్మాటికీ కుల వివక్షతేనని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సంబంధిత పాఠశాలలో సమగ్రమైన పరిశీలన చేసి అక్కడ ఉపాధ్యాయులకు మధ్యాహ్న సమయంలో బాయిల్డ్ ఎగ్ ఇవ్వలేదనే కారణంతో అక్కడి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉసిగొల్పి దళిత మహిళలకు భోజనం సక్రమంగా వండరావడంలేదనే ఫిర్యాదుతో విధులనుండి తొలగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అక్కడ లబ్ది పొందాలనే నెపంతో ఉపాధ్యాయులు, మరికొందరితో కలసి అక్రమంగా దళిత మహిళలను విధులనుండి తొలగించారన్నారు. గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్నవారి తొలగించినవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ, బాధిత దళిత మహిళలు బోయపర్తి అంజమ్మ, బోయపర్తి సుజాత, బోయపాటి సుగుణమ్మ పాల్గొన్నారు.

## మండడి నర్సింహారెడ్డి ఆశయ సాధనకోసం కృషి చేయాలి

...సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**చండూరు రూరల్,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, చండూరు మాజీ వైస్ ఎంపిపి అమరుడు కామ్రేడ్ మండడి నరసింహా రెడ్డి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో జరిగిన మండడి నర్సింహారెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమానికి సత్యం ముఖ్య అతిథిగా



హాజరై, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్‌లతో కలిసి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ మండడి నర్సింహారెడ్డి సిపిఐ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికోసం పోరాటాలు నిర్వహించిన నాయకుడని, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. నర్సింహారెడ్డి ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మాజీ జెడ్పీటీసి మాదగోని విజయలక్ష్మి, మండల పార్టీ సహాయ కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె యాదయ్యయ, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, సిహెచ్ ఊశయ్య, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, గంటా రమేష్, జిల్లా శ్రీను, ఇరిగి సంజీవ, మండల నాయకులు శివర్ల లింగస్వామి, పాలకూరి సత్తయ్య, బోయపల్లి భిక్షమయ్య, పల్లె నరసింహ, మండడి వెంకట్‌రెడ్డి, ఎండి కరీం, పల్లె శంకరయ్య, కట్ట వెంకన్న, శ్రీను, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

*నాంపల్లి,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకొరకు నల్లగొండ జిల్లా ఆర్డీఏ పిడి శారద శనివారం స్థల పరిశీలన చేశారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా నాంపల్లి మండలంలోని మహందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న దేవాలయ భూమిని రెవెన్యూశాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలకు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యాపా అవకాశాలను మహిళా సంఘాలకు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోలార్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.పాండురంగారావు, నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్, స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు జి.ఇందిర, ఏపిఎం వినోద్‌కుమార్; సిసి సత్యనారాయణ, ప్రవీణ్, గ్రామసమాఖ్య అధ్యక్షులు, ఎలక్ట్రీషన్ డిపార్ట్‌మెంట్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.




## శివన్నగూడెం ఎంపిటిసి పరిధిలో చేర్చాలి

....ఎంపిడివోకు వినతి



**మర్రిగూడ,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండలంలోని నామాపురం ఎంపిటిసి పరిధిలో ఉన్న మేటి చందాపురం, కొట్టాల గ్రామపంచాయతీలను శివన్నగూడెం ఎంపిటిసి పరిధిలో చేర్చాలని పలువురు శనివారం ఎంపిడివో జిసి మున్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామాపురం గట్టుప్పల మండలంలో కలిపిన సందర్భంగా మేటి చందాపురం, కొట్టాల గ్రామాలను శివన్నగూడెం గ్రామపంచాయతీలో కలిపి ఎంపిటిసిగా ఒక్కటి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామాపురం మాజీ ఎంపిటిసి సరిత నగేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకులింగం గౌడ్, ఏరుకొండ లింగస్వామి, ఏరుకొండ అబ్బయ్య, భిక్షం లపంగి, లపంగి సాయి, లపంగి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చామల కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

*చండూరు రూరల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు చలమల కృష్ణారెడ్డి 57వ పుట్టినరోజు వేడుకలు దామెర క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్‌చేసి అమ్మ నాన్న అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ల పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, ఇరిగి శంకర్, భూతరాజు సూర్యం, సయ్యద్ జావీద్, ఇడికూడ నరేందర్, అనంత నరసింహ, పాలకూరి నాగరాజు, వంగూరి యాదయ్య, దేవా, సర్వేశచారి, సాయి కిరణ్, ఉంగరాల ధనరాజ్ సాగర్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

...డిసిడివో సరిత



**చింతపల్లి,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని డిసిడివో సరిత కోరారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలతోపాటు ఆదర్శ మోడల్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెనూలో ఎలాంటిత అవకతవకలు లేకుండా విద్యార్థులకు అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలతో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యంగా ఉండాలన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. లేనియెడల శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ అమ్ముల్ జమాల్ అస్రా, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి త్రో బాల్ క్రీడాకారుల ఎంపిక

చిట్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సబ్ జూనియర్ రాష్ట్రస్థాయికి త్రోబాల్ క్రీడాకారుల ఎంపికను శనివారం స్థానిక గ్రీన్ గ్రో పాఠశాల లో నిర్వహించారు. ఈ ఎంపికలో ఉమ్మడి నల్గొండ జిల్లా పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ సైదానాయక్, పూర్వ చందర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని, క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా చిట్యాల సిఐ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర స్టేట్ త్రో బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి కృష్ణారెడ్డి, కోశాధికారి ఎస్కె జమీల్, చిత్ర శెనోయి, మోత్కూరి యాదయ్య, గ్రీన్ గ్రో పాఠశాల ఛైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు నవోదయ పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

పెద్దవూర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

విద్యార్థులు నవోదయ పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ విద్యాలయంలో 2005 26 విద్యాసంస్థల్లో 9వ తరగతి, 11 తరగతి లో పలు కారణాల రీత్యా ఏర్పడినటువంటి ఖాళీలను భర్తీ చేయుటకై అడ్మిషన్ కొరకు ఈనెల 8 తేదీన నిర్మించబోవు ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ నవోదయ వెబ్సైట్ నుండి అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు డౌన్లోడ్ చేసుకునే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే 9652845807 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. పెద్దవూర గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సతీష్ కు మంజూరైన 42000 రూపాయల విలువగల సి.యం.ఆర్.ఎఫ్ చెక్కును నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి అందజేశారు. నిరుపేద ప్రజలు,వైద్య ఖర్చుల నిమిత్తం సి.యం.ఆర్.ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి,రమేష్,ఇసుక మల్లి, హరిబాబు,సీనియర్ నాయకులు పుల్లం రాజు,పోలేపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత దేశంగా అందరూ కృషి చేయాలి

**తిరుమలగిరి సాగర్ ప్రభాత వార్త ఫిబ్రవరి 01:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మెగ్యా తండాలో ప్రతి ఒక్కరు కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి ఆర్ మోనిక మాట్లాడుతూ స్పర్శ లేని ఎర్రని రాగి లేదా గోధుమ రంగు కల మచ్చలు కాళ్ల చేతులలో తిమ్మిర్లు చెమటలు రాకుండా ఉన్నటువంటి మచ్చలు చికిత్స ఎం డి టి తో కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉంటే వాటిని తాకి నప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు స్పర్శ తెలియకపోతే కుష్టు వ్యాధి కావచ్చు అని మహాత్మా గాంధీ కలలు కన్నా విధంగా భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మూలన లో కలసి కృషి చేయాలి అని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో , ఏఎన్ఎం కే సరిత, ఆశ పి పద్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే పెద్ది ఫౌండేషన్ లక్ష్యం

ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహగౌడ్



**కట్టంగూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పనిచేస్తుందని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బత్తిని అంజయ్యగౌడ్ కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ తరపున అతని కుమారుడు బత్తిని రమేష్ గౌడ్ కు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పెద్ది బాలనరసింహగౌడ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు మెంబర్లు రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, బిఆర్ఎస్ నాయకులు పోగుల అంజయ్య, మేడి వెంకన్న, యర్కల శ్రీను, బిఆర్ఎస్ యూత్ నాయకులు పోగుల సాయికుమార్, మేడి సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

డిండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



డిండి గ్రామానికి చెందిన మందుల అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబ సభ్యులు సైదులు,సాలయ్య లను పరామర్శించి వారికి రూ. 15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీనివాసులు, సంఘం సభ్యులు పోలం మల్లేష్, పోలం లక్ష్మణ్, గిరామోని శ్రీను, గుడి రాములు, నూకం చంద్రయ్య, తవిటి సుధాకర్, నూకం శ్రీను పాల్గొన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

డిండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుండ్లపల్లిలో శనివారం స్వపరి పాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. నేడు పిల్లలే ఉపాధ్యాయులై బోధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఇస్లావత్ గోపి నాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పాపి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ నేడు అధికారులుగా ఉపాధ్యాయులుగా మరియు అనధికారులుగా బాధ్యతలు నిర్వహించిన చిన్నారులు భవిష్యత్తులో కూడా ఆ పదవులలో స్థిరపడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జి రామారావు, ఉపాధ్యాయులు కే. స్వాతి, సిహెచ్ సందీప్, బి. ఆంజనేయులు పాల్గొన్నారు.

## బిసి యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**మునగాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బీసీ రాజ్యాధికారం కోసం పార్టీలకు అతీతంగా కదలి కదలి వచ్చి బిసి యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పానుగోటి రంగా అన్నారు. మునగాల మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉంటుందని అన్నారు. బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. రేపు వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.




## రహదారిపై విధి దీపాలు ఏర్పాటు చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



చిట్యాల పట్టణంలో ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం తొలగించిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల పురపాలక మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు యాదవ్, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, ఆగు అశోక్, సాయి రెడ్డి ప్రతాప్ రెడ్డి, బొలుగురి సైదులు, ఉప్పలపల్లి నగేష్, వల్లమల్ల యాదగిరి, వనపర్తి శేఖర్, ముజీబ్ ఖాన్, ముజీబుద్దీన్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ సేవలు అభినదనీయం

చిట్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



లైన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల త్రో బాల్ ఎంపికకు విచ్చేసిన క్రీడాకారులకు గ్రీన్ గ్రో హైస్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ల పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించి గ్రామాలు, పట్టణాల నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవ రెడ్డి, కర్నాకర్, సతీష్, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:** ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సృజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జూలకంటి అప్పారెడ్డి శనివారం సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో యాజ మాన్యాలు దిక్కుతోచని పరిస్థితు లలో కళాశాల నిర్వహించలేక



పోతున్నామన్నారు. అటు విద్యార్థుల భవిష్యత్తును కళాశాల యజమాన్యాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేసే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు. ఆయన వెంట అధ్యాపకులు తదితరులు ఉన్నారు

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి ।** ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామి నేషన్ల స్వీకరణ శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని , ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని సి ఈ ఓ అన్నారు. వరంగల్ఖమ్మం నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3 న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటిని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను, నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఇది వరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ కమిటీల ఏర్పాటు, బ్యాలట్ బాక్సులు, పి ఓ, ఏపీవో,సిబ్బందికి శిక్షణ, ఓటర్ జాబితా తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ సుదర్శన్ రెడ్డికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సోమవారం నుండి స్వీకరించనున్న నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ మిత్, జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# నల్లగొండ వార్త

## నల్లగొండ జిల్లాలో ఆపరేషన్ స్మైల్ XIద్వారా 99 మంది బాల కార్మికులకు విముక్తి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి ।** బాలకార్మిక వ్యవస్థను నిర్మూ లించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్శ్రీ। విడతలో జిల్లా వ్యాప్తంగా 99 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 సబ్ డివిజన్ లలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరిగింది.అన్ని శాఖల సమన్వయంతో 99 మంది బాలకార్మికులను గుర్తించి కాపాడడం జరిగిందనీ తెలిపారు.ఇందులో 88 మంది మగ పిల్లలు మరియు 11 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.వీర్నినదరినీ వారి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 61 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ శ్రీ। లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్బంగా ఎస్పీ అభినందించారు.

## కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సాయంత్రం స్నాక్స్ ప్రారంభం


*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



కొండమల్లేపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నుండి పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ప్రారంభించిన ప్రధానో పాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు ఈవెనింగ్ స్నాక్స్ అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఫిబ్రవరి 1 శనివారం నుండి మార్చి 20వ తేదీ వరకు సాయంత్రం స్నాక్స్ అమలు చేస్తామన్నారు. సాయంత్రం స్నాక్స్ లలో ఉడకబెట్టిన పెసర్లు, బొబ్బర్లు, పల్లి పట్టీ, మిల్లెట్ బిస్కెట్లు, ఆనియన్ పకోడీ, శనగలు అందిస్తామన్నారు. ఒక్కో విద్యార్థికి సాయంత్రం స్నాక్స్ కి ప్రభుత్వం రోజుకు రూ.15 చొప్పున ఖర్చు చేస్తుందన్నారు. ఫిబ్రవరి 1, 2025 నుండి మార్చి 20 వరకు మొత్తం 38 పని దినాలకు స్నాక్స్ అందించనున్నట్లు అయన తెలిపారు. సాయంత్రం స్నాక్స్ లో భాగంగా మొదటి రోజు శనివారం బిస్కెట్స్, పల్లిపట్టిలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సుధాకర్, ప్రభావతి, శ్రీకాంత్ రెడ్డి జగదీశ్వర్, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా నల్గొండ మాస్టర్ ప్లాన్

**మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి ।** మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం నల్లగొండ పట్టణ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తయారైన మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం జీవో ను విడుదల చేసిందని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,, పలువురు కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో తయారైన మాస్టర్ ప్లాన్ ను పట్టణ మౌలిక అవసరాల మేరకు 2014లో రూపొందించిన నూతన మాస్టర్ ప్లాన్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదం ఇవ్వకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. దీంతో నల్గొండ పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 132 మున్సిపాలిటీలు ఉంటే అందులో 12 మున్సిపాలిటీలలో నూతన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాల్సిందిగా పైలెట్ ప్రాజెక్టుగా గత ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీలో కూడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం తెలపకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతోనే నల్లగొండ మున్సిపాలిటీకి నూతన మాస్టర్ ప్లాన్ ఆమోదం లభించింది అన్నారు. మున్సిపల్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి రావాల్సిన స్టాంప్ డ్యూటీ 22 కోట్ల చెక్కును ట్రెజరీ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అమల్లోకి తీసుకొచ్చిన ఈ కుబేర్ విధానం వల్లనే చెక్కు పాస్ కావడానికి సమయం పట్టిందని అన్నారు. అంతేగాని విషపూరిత ప్రచారాలు చేయవద్దని హితో పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఖయ్యూం బేగ్, ఇంతియాజ్ , సమ్మద్, జూలకంటి శ్రీనివాస్, అమీర్, బొజ్జ శంకర్, బోగరి ఆనంద్, బుర్రి యాదయ్య, పున్న గణేష్, గోగుల్ శ్రీను, గణేష్, గడిగె శ్రీనివాస్, ఇబ్రహీం, చిన్నాల జానయ్య, జేరిపోతుల భాస్కర్, ఇంతియాజ్ హుస్సేన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# శిశు మరణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*




:జిల్లా కలెక్టర్ సమావేశ మందిరములో శనివారం జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.యం.మనోహర్ సమక్షంలో 2024 సంవత్సరానికి చెందిన చైల్డ్ డెత్ రివ్యూ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐదు సంవత్సరాల లోపు శిశు మరణాలపై వీడియో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిన్నపిల్లలలో వచ్చు నిమోనియా, తక్కువ బరువుతో పుట్టుట, ఉమ్మనీరు పోవుట, పుట్టగానే శ్వాస ఆడక పోవడం, శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం, ఇతర కారణాల వల్ల చనిపోయినటువంటి కారణముల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. పిల్లల మరణాల పై ప్రజలలో అవగాహనతో పాటు గర్భిణీలకు న్యూట్రిషన్ పై, ఇమ్యునైజేషన్ పై అవగాహన కల్పించాలని, అంగన్ వాడి కేంద్రాల్లో ఇచ్చు పోషక ఆహారంపై దాని యొక్క విశిష్టత గురించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తెలియజేయాలని కోరారు. గ్రామాలలో ఆరోగ్య మహిళా కార్యకర్త, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు కోఆర్డినేషన్ చేసుకొని అవగాహన కల్పించి "జన్మనిచ్చిన ఏ తల్లి చనిపోకూడదు, జన్మించిన ఏ శిశువు మరణించకూడదు" అనే నినాదంతో ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డి.సి.హెచ్.ఎస్ డా. చిన్న నాయక్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. రాజారావు, డా. మాలతి స్త్రీ వైద్యనీపునులు, డా. కవిత పిల్లల వైద్యనీపునులు, డా. పాండు మత్తు వైద్యనీపునులు, డా.శిల్పిని, డా. యశోద, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. సాయి శోభ, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే సమాజంలో ప్రతి ఉద్యోగికి గుర్తింపు

**రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**

**ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులుకు ఘనంగా వీడ్కోలు**

*భువనగిరి ,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*





విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నప్పుడు సమాజంలో ప్రతి ఉద్యోగికి తప్పక గుర్తింపు లభిస్తుందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ శేగ్గం సైదులు వీడుకోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల ఆధార అభిమానులు చురగొనడమే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు చేసిన విధి నిర్వహణలను ప్రతి ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ కాలం పాటు ఎక్సైజ్ శాఖలో పనిచేస్తూ ఎటువంటి మచ్చ లేకుండా ఆ శాఖ ఉన్నతాధికారులచే ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు ప్రశంసలు పొందడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు ను వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు, అఖిలపక్షాల నేతలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,అసిస్టెంట్ కమిషనర్లు దత్త రాజు గౌడ్, సురేష్ రెడ్డి ,నవీన్, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి ,కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ రెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డి ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు నరేందర్, రాధిక రవిచంద్రారెడ్డి, బాలాజీ నాయక్ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇక యుద్ధమే హైదరాబాదు లో సునామీ సృష్టిస్తాం

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



కాంగ్రెస్ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలవుతుందని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు రేవంత్ రెడ్డి సర్కారు కట్టుబడి ఉంటే ఫిబ్రవరి 7వ తేదీకి ముందే నిర్ణయం తీసుకోవాలని లేదంటే ఫిబ్రవరి 7న మాదిగల సునామీ హైద్రాబాద్ ను తాకుంతుందని ఆ సునామీలో ఎవరైనా కొట్టుకుపోక తప్పదని ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 7న హైద్రాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్రామ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని మంగళహారతులు పట్టి స్వాగతం పలుకగా డప్పు కొడుతూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో తెలంగాణాలో మొదటగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాటను ఐదు నెలలు అయినా నిలబెట్టుకోకపోవడంతోనే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. రేవంత్రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే ఫిబ్రవరి 7న మా లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం నిర్వహించే అవసరమే ఉండేది కాదన్నారు. నిండు శాసనసభలో చెప్పిన మాటను నిలబెట్టుకోలేక పోయాడని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేశారని ఇక్కడ అమలు చేయలేకపోయారని అన్నారు. నోటిఫికేషన్కు ముందే వర్గీకరణ చేస్తామని చెప్పి మాల రాజకీయ నాయకులు తెచ్చిన వత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో ఎంతో మంది మాదిగ నిరుద్యోగులు నష్టపోయారని అన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు అడ్డుతగిలే మాలలకు బవిష్యత్తులో పుట్టగతులు లేకుండా చేస్తామని వారి మాటలు విని వర్గీకరణ చేయకుంటే రేవంత్ సర్కార్ కూడా కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఏది కావాలో తేల్చుకోవాలని మాలలు స్వార్ధపరులని అన్ని రంగాల్లో ఎదిగారని వాళ్ళు ఇంకా మాకు అడ్డం తగిలితే మౌనంగా చూస్తూ ఊరుకోమని వారి మాటలకు విలువిచ్చి వర్గీకరణ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలవుతుందన్నారశాంతియుతంగా ప్రదర్శనకు వెళుతున్నామని వర్గీకరణ చేస్తే మేము స్వాగతిస్తామని లేని పక్షంలో మా డప్పులే మా అగ్రహాన్ని తెలియజేస్తాయన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు డప్పు వేసుకొని సునామిలా హైద్రాబాద్కు తరలిరావాలని వేలాది మంది కళాకారుల గొంతులతో జరిగే సాంస్కృతిక కార్యక్రమాన్ని మాదిగ బిడ్డలు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, గిద్ద రామ నరసయ్య, మాచర్ల సైదులు,సింగర్ మల్లిక, సూర్యాపేట జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, వల్దాస్ సౌమ్య జానీ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా మండల గ్రామస్థాయి కుల సంఘాల నాయకులు డప్పు వాయిద్య బృందాలు సంస్కృతిక కళాబృందాలు కోలాట బృందాలు కళాకారులు మహిళలు కళాకారులు కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ యువకులు నాయకులు పాల్గొన్నారు.

# అధ్వానంగా రాజపేట ప్రభుత్వాసుపత్రి సేవలు

**కాపలాగా ఒకరు, మిగతావారు గైర్హాజరు**

**అందరి వైద్య సేవలు, కనీస వసతులు కరువు.**

*రాజాపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*

ప్రభుత్వం వైద్యశాఖ చేస్తున్న ప్రచారానికి భిన్నంగా రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అద్వానంగా ఉన్నాయి. శుక్రవారం రాత్రి రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన తన భార్యకు వైద్య సేవల కోసం రాగా ఇట్టి విషయం వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రిలో కేవలం ఒక వ్యక్తి ఆసుపత్రికి కాపలాగా ఉండి మిగతా వారెవరు విధుల్లో లేరు. దీంతో వైద్య సేవలు అందకపోవడంతో పాటు, కనీస వసతులు కూడా కరువయ్యాయి. నీటి వసతి లేకపోవడంతో ఆస్పత్రి అపరిశుభ్రంగా ఉందని వైద్య సేవలను కోసం వచ్చిన వ్యక్తి మీడియాకు వివరించారు. మారుమూల మండలమైన రాజపేట 23 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి అక్కరకు రాకుండా పోవడం పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేడు మండల, పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 1నేరేడుచర్ల*

మండల, పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఈనెల 2 న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిర్శించర్ల 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి నేరేడుచర్ల టౌన్ 2 ఫీడర్ క్రింద మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసుకున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 33/11 కెవి తెలగరామయ్య గూడెం సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# దరఖాస్తు గడువు పెంచాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కొరకు అవకాశం ఇచ్చిన ఆర్థిక పునరావాస పథకంనకు , గురుకుల అప్లికేషన్ దరఖాస్తుకు గడువు పెంచాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి కోరారు. శనివారం బిజెపి పట్టణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతుప్రభుత్వం చివరి తేదీ ఫిబ్రవరి 02 గడువు విధించడంతో ఆరోజు ఆదివారం కావడం వల్ల రెండు రోజుల ముందు నుంచే మీసేవల వద్ద, సిఎస్సి సెంటర్స్ వద్ద, తహసిల్దార్ కార్యాలయంవద్ద వికలాంగులు, విద్యార్థులు, రైతులు , ప్రజలు పెద్ద ఎత్తున ఉండటం , వెబ్ సైట్ సమస్య కారణంగా దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని అన్నారు. వికలాంగులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆన్లైన్ అప్లికేషన్ చేయడానికి తీవ్ర ఇబ్బంది ఇబ్బందికి గురవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగుల , గురుకులం లకు దరఖాస్తుచేసుకునే చివరి తేదీని మరొక వారం రోజులు గడువు పెంచాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణ కేసులో ఇద్దరి అరెస్ట్..రిమాండ్

**-రేషన్ బియ్యం అక్రమ వ్యాపారి, రైస్‌మిల్ యాజమాని నరేందర్‌పై**

**రౌడీషీట్‌నమోదు**

**-55 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత..**



*మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

చిరు వ్యాపారులు, లబ్దిదారుల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా డంపు చేసి రైస్‌మిల్లు కేంద్రంగాలారీలలో లోడ్ చేసి ఏపికి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇద్దరూ రేషన్ బియ్యం వ్యాపారులనుఅరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు తెలిపారు.శనివారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రేషన్ బియ్యం కేసు వివరాలను వెల్లడించారు. పిడిఎస్ బియ్యం అక్రమ దందాకు పాల్పడితే..ఇకపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. చందంపేట మండలం చౌటుట్లతండాకు చెందిన కేతావత్ సురేష్ డ్రైవర్‌గా పనిచేస్తూ..నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం పరిధిలోని కేశవనగర్‌లో నివాముంటున్నట్లు చెప్పారు. ఇదే మండల పరిధిలోని జంకుతండాకు చెందిన రేషన్ బియ్యం వ్యాపారి శ్రీలక్ష్మిమినీ ప్యాడి రైస్ మిల్ యాజమాని ధనావత్ నరేందర్ కలిసి చిరు వ్యాపారుల నుండి రూ.10కిలో చొప్పున రేషన్‌బియ్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 31న కేతావత్ సురేష్ ఇంట్లో నుండి టాటా ఇంట్రామినీ వాహనంలో రైస్‌మిల్లుకు తరలిస్తుండగా వెంకటాద్రిపాలెం క్రాస్ రోడ్డు వద్ద రూరల్ పోలీసుల వాహన తనిఖీల్లోపట్టుబడినట్లు చెప్పారు. 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం నరేందర్ మిల్లు నుంచి ఏపికి తరలిస్తుండగా పట్టుక్నుట్లు చెప్పారు. కాగా 2019 నుండి రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయమై నరేందర్‌పై పది కేసులు నమోదు కాగా అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు చెప్పారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 103 రేషన్ అక్రమ రవాణా కేసులునమోదు కాగా 246మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 9మందిపై రౌడీషీట్ ఒకరిపై పీడియాక్ట్ నమోదు చేసినట్లు చెప్పారు.మొత్తం 70 వాహనాల్లో తరలిస్తున్న 590 టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలోమిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున, రూరల్ ఎస్ఐ పి.లోకేష్, పోలీస్ సిబ్బంది సైదులు, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్, సైదానాయక్‌లున్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయండి

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.*



ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయడం కొరకు మిర్యాలగూడ ఎం.జె .ఎఫ్ అధ్యక్షులు దర్శనం రాంబాబు మాడుగులపల్లి మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా తమ సంకకు డప్పు వేసుకొని తప్పక హాజరు కావాలని కోరారు.

## విద్యార్థులు శాస్త్రీయంపై అవగాహన కలిగి ఉండాలి

**డా. రాజు, కస్తూరి ప్రభాకర్.**

*మిర్యాలగూడ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నింటి కంటే భారత రాజ్యాంగం మహోన్నతమైనదని. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని బాధ్యతగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజు,కస్తూరి ప్రభాకర్ లు అన్నారు. శనివారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగం శాస్త్ర దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సెమినార్లో పాల్గొని వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 51 ఏ(హెచ్) అనే ఆర్టికల్లో శాస్త్రీయ దృక్పథంపై స్పష్టముగా పేర్కొన్నబడిం దన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన పెంచుకొని భవిష్యత్తులో భారతదేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకపోవాలని అన్నారు. సైన్స్ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. కొండల్ రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు, భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థుల చేత చదివించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## యాతం మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రంగన్న

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 01 మాడుగులపల్లి*



.మండలం లోని, పావ ఖలపాడు గ్రామానికి చెంది న,యాతం జానకిరెడ్డి, మరణం పార్టీకి తీరని లోటు. జూలకంటి రంగారెడ్డి అన్నారు. యాతం జానకి రెడ్డి, కమ్యూనిస్టు పార్టీకి చిన్నతనం నుండి ఎన్నో రకాలుగా పోరాటాల్లో పాల్గొంటూ పేద ప్రజల సంక్షేమం కోసం లేక పోంటాలలో భాగస్వామిగా ఉన్నాడు పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులకు ముందంజలో ఉండేవాడు. మొదటినుండి చివరి వరకు కమ్యూనిస్టు వాదిగా బ్రతికాడు తను మరణం పాములపాడు గ్రామ సిపిఎం పార్టీ ఉద్యమంలో పార్టీకి తీరని లోటు అంటూ అతనికి జోహార్లు అర్పించారు అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ పార్టీ జిల్లా నాయకులు ఆదూరి శశిధర్ రెడ్డి మండల నాయకులు తంగెళ్ల నాగమణి కోరుకొండ శ్రీను నాయకులు చింతచెర్ల శ్రీనివాస్ తంగేళ్ల శ్రీనివాసరెడ్డి వెంకట్రెడ్డి, బంటు రామచంద్రన్ లింగయ్య, రాములు, పరశురాములు తదితరులు ఉన్నారు

## శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

*రాజాపేట, ఫిబ్రవరి*



ఆర్యవైశ్యుల కుల దైవం, అన్ని కులాల వారు కొలిచే శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి రాజాపేట మండలం రఘునాథపురం, రాజాపేట గ్రామాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆర్యవైశ్య మహిళలు మంగళహారతులతో అమ్మవారిని కొలిచి పూజలు చేశారు. నైవేద్యం సమర్పించారు. భజన కీర్తనలు పాడి అమ్మవారిని కొలిచారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వాసవి అమ్మవారి చిత్రపటం ముందు దీపాల వెలిగించి అమ్మవారిని కొలుస్తూ మంగళహారతి పాటలు పాడారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో బంటు గిరికి ఘన సన్మానం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*




మిర్యాలగూడ బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటు గిరిని శనివారం స్థానిక బిసి భవనంలో ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులుకోల సైదులుముదిరాజ్ మాట్లాడుతూ బిసిలు ఏ రాజకీయా పార్టీలో ఉన్నప్పటికీ బిసిలంతా రాజ్యాధికార దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోల సైదులు, బంటు లక్ష్మినారాయణ, లింగంపల్లి చిరంజీవి, బంటు సైదులు, కోల వెంకన్న, బంటు వెంకన్న,జయరాజ్, నక్క బిక్షం, లక్ష్మణ్‌బాబు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలోనియోజకవర్గ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎంసిసి, ఫ్లయింగ్‌స్క్వాడ్, స్పెషల్ వీడియో బృందాలు ఏర్పాటు చేసిమాట్లాడారు. పౌరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని కోరారు. ఎన్నికల పర్యవేక్షణసిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ యూసుఫ్, జవహర్‌లాల్, సురేష్, ప్రమీల, ఎంపిడిఓలు కృష్ణమూర్తి, శేషగిరిశర్మ, అర్‌ఐలుబి.సత్యనారాయణ, సతీష్, ఎలక్షన్ డిటి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల వరకు ప్రజావాణి రద్దు:వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ ప్రకటించినందున, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్రజావాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు రద్దు చేసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌పేర్కొన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఫిర్యాదాదారులు గమనించాలన్నారు.

## సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేసిన రాంజీ నాయక్

*రాజాపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

రాజపేట మండలం పుట్టగూడం తండాలో శనివారం వాటర్ ట్యాంకర్లతో ఉచితంగా ఇంటింటికి మంచి నీటిని రాంజీ నాయక్ చౌహాన్ అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే బేగంపేట వాగులో మిషన్ భగీరథ పైపులైను పగిలిపోవడంతో నాలుగు రోజులు మంచినీటికి ఆసౌకర్యం కలుగుతుందని సమాచారం తెలుసుకున్న రాంజీ నాయక్ చౌహాన్ పుట్టగూడెం తండా ప్రజలకి మంచినీటి కొరత కలగవద్దనే ఉద్దేశంతో 11 ట్యాంకర్లతో నీటిని ప్రతి ఇంటికి ప్రతి గల్లీకి తానే స్వయంగా తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా పుట్టగూడెం ప్రజలు రాంజీ నాయక్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## సోమప్పకు శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకనిధులుమంజూరు చేయాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం బూరుగుల తండా గ్రామపంచాయతీ పరిధిలో సుమారు500 సంవత్సరాల చరిత్ర కలిగి మూసీ నది తీరాన కాకతీయుల కాలం లో భృగు మహర్షి చే నిర్మితమైన భృగు మాలిక సోమేశ్వర సోమప్పఆలయానికి మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం సోమప్ప దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ చరిత్ర కలిగిన ఈ దేవాలయానికి ఎన్నో సంవత్సరాలుగా వివక్షకు గురవుతోందని , ఒకప్పుడు శివరాత్రి సందర్భంగా నెలల తరబడి జాతర జరిగి లక్షలాది భక్తులతో వెలసిల్లిన ఈ



దేవాలయం నేడు దేవదాయశాఖ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో కనీసం సరైన రోడ్డు సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు , నియోజకవర్గంలోని మేళ్లచెరువు శివాలయానికి ప్రతిఏటా కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ అంతే పురాతనమైన ఈ దేవాలయానికి ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరుకు నోచుకో పోవడం విచారకరమన్నారు, . ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కసాని నాగరాజు, పాల్వాయి గోపాలకృష్ణ, కోడి వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, సీత్యా, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

జిల్లా కార్మిక సంక్షేమ కార్యా లయంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని సిఐటియు అను బంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక కుటుంబాలు తమకు రావలసిన పెండింగ్ స్కీముల క్లెయిమ్ ల కోసం కార్మిక సంక్షేమ సంఘం కార్యాలయం చుట్టూ ప్రతిరోజు ప్రదక్షిణలు చేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ కార్యాలయంలో ఇంచార్జ్ అధికారుల పాలన వల్ల కార్మికులకు సక్రమంగా పనులు జరగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న



లేబర్ కోడ్ చట్టం వల్ల కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం బదులు 12 గంటల పని చేసే పరిస్థితి నెలకొందన్నారు. లేబర్ కోడ్ బిల్లు రద్దుకై కార్మికులంతా సంఘటితంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, జిల్లా కమిటీ సభ్యులు ఉపతల వెంకన్న,వల్లపు రామకృష్ణ, ఉప్పతల్ల నరేష్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, పట్టణ అధ్యక్షులు శీలం వేణు, కోశాధికారి కంచ పాటి రాంబాబు, నరికింటి అంజయ్య,ములకలపల్లి పద్మ వెంకటమ్మ తదితరులు పాల్గొ న్నారు.

## ఆంజనేయుడికి ఘనంగా ఆకుపూజ

జహుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి ని ఆరాధిస్తూ నాగవల్లీ దళార్చన నిత్యపూజలు ఘనంగా నిర్వ హించారు. శనివారం అర్చకులు ప్రాతఃకాల పూజ, అర్చనల అనంతరం స్వామివారిని సింధూరంతో అలం కరించి మాన్యుసూక్త అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్ర నావ ార్చన, అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు. బెల్లం, అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు గోత్రనామాలతో ఆకుపూజలు, అర్చనలు, వాహన పూజలు విశేషంగా జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలను అళహరి నర్సింహచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, మాడుంబై అన్వేష కుమారాచార్యులు ,హనుమంతరావు, కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాథం నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో దొంగతనం

### .50 తులాల వెండి, తులం బంగారం, 16వేల నగదు అపహార

నేరేడుచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని మ హేంద్ర ట్రాక్టర్ షోరూం సమీ పంలో వజ్రపు శ్రీనివాసరావు ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి 1.46లక్షల విలువగల వెండి, బంగారు ఆభర ణాలు, నగదు అపహరించినట్లు బాధితుడు స్థానిక పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు వజ్రం శ్రీనివాసరావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 29వ తేదీన బాధితుడు కుటుంబ సభ్యులతో కలిసి గుంటూరు జిల్లా గురజాలకు వెళ్లినట్లు తెలిపారు. తిరిగి శనివారం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి, బీరువాలో ఉన్న సుమారు లక్షా 46వేల విలువ గల 50 తులాల వెండి, తులం బంగారం, 16వేల నగదు అపహ రించినట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మహాసంగ్రామ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి. ఫిబ్రవరి 1. ప్రభాతవార్త



హైదరాబాదులో ఈనెల 7న జరిగే లక్ష డప్పులు 1000 గొంతుకల మహాసంగ్రామ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు శనివారం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాటం ఆపేది లేదని అన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపాలని కోరారు అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ సైదులు. మల్లెపాక రవీందర్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. పోలేపాక వీరమల్లు. ఆకారపు భాస్కర్. మల్లెపాక సాయిబాబా. గురువయ్య తదితరులు పాల్గొన్నారు

## బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి.

.నూతనకల్.. ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

.నేడు వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి (హలో బిసి చలో వరంగల్) సభను విజయవంతం చేయాలని బిసి సంఘం జిల్లా నాయకులు దరి పెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్ లు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ సోదరులందరూ సభకు భారీ ఎత్తున తరలివచ్చి బీసీల ఐక్యతను చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు అనంతల శ్రీను,వేల్పుల ఉదయ్, వేల్పుల రఘు,యామగాని వెంకన్న,రాచకొండ యల్లయ్య,చలిగంటి శ్రీశైలం, పొడేటి ప్రదీప్,సీత నరేష్, గుండెబోయిన మధు,చలిగంటి మల్లయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సైదులు పెయింటింగ్ యూనియన్ నూతన కార్యవర్గం

నేరేడుచర్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిల్డింగ్ వర్కర్స్ పెయింటింగ్ యూనియన్ సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన ్నుకున్నారు, అధ్యక్షుడిగావరాల సైదులు గౌరవ అధ్యక్షులుపంగ వెం కన్న ఉపాధ్యక్షులుగామిరియాల మాల్సూర్ ప్రధాన కార్యదర్శి ఎడ వల్లి గోపికోశాధికారిగకుందేటి రాజశేఖర్ గౌరవ సలహాదారులు గఫేక్ రఫీ నన్నే పంగ మధు కార్యవర్గ సభ్యులుగఉపేంద్ర చారి పరంగి మైసయ్య పప్పుల నాగరాజు నల్ల గోపి నందిపాటి శివ కళ్యాణ్ లు ఎన్నికయ్యారు

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు.

మఠంపల్లి ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మఠంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు ప్రథమ స్థానంలో అఫ్రోజ ద్వితీయ స్థానంలో కావ్య తృతీయ స్థానంలో శివానిలు ప్రతిభ కనబరచడం పట్ల మండల విద్యాధికారి, పలువురు ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులను సన్మానించారు వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొన్నట్లు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బుడిగ వీరబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ అంతిరెడ్డి

చింతలపాలెం, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు ఉంటాయని ఎస్ఐ అంతిరెడ్డి చెప్పారు.ఎపి లోని కాసరబాద ఇసుక రీచ్ నుంచి ఇసుక టిప్పర్ వస్తుందని విశ్వసనీయ సమాచారం అందటంతో మండలంలోని దొండపాడు వద్ద దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని టిప్పర్ ను పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ లింగమంతుల స్వామి దేవర పెట్టెకు పూజలు చేసిన యాదవులు

మద్దిరాల/ ఫిబ్రవరి 1 ప్రభాత వార్త :

ఎద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి దేవరపెట్టె మద్దిరాల మండల కేంద్రం నుండి వెళ్తుండగా యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ లింగమంతుల స్వామి దేవర పెట్టె కు ప్రత్యేక పూజలు చేసి వారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని జాతర ఘనంగా జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వల్లపు రమేష్ యాదవ్ పచ్చిపాల వెంకన్న మట్టిపల్లి లింగయ్య భూతం రవీందర్ వర్రె బాలు భూతం బిక్షపతి భూతం సమ్మయ్య గజ్జి యాకయ్య ఏనుగుల శ్రీకాంత్ మహేష్ రవి శ్రీనివాస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆటో కార్మికుల కోసం నిరంతరం పోరాడే సంఘం ఏఐటీయూసీ

## -ఏఐటీయూసీలో భారీగా ఆటోకార్మికులు చేరిక

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ఏఐటియుసి ఆటో యూనియన్ సంఘం సమావేశం శనివారం యాదగిరిగుట్టలో మన్సూర్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ సంఘాల నుండి కొండపైకి, కొండ కింది ఆటోలు నడిపే ఆటో కార్మికులు కళ్లెం సిద్ధులు ఆధ్వర్యంలో 40 మంది ఏఐటియుసి ఆటో కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు జిల్లాలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం ఏఐటీయూసీ తెలిపారు. కొండపైకి,కొండ కిందికి నడిపే ఆటో కార్మికులు సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రమాదంలో మరణిస్తే రూ.20 లక్షలు ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేద ఆటో కార్మికులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆటోలు కొనడానికి బ్యాంకు నుండి రూ.4లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపగాని రాజు,ఆకుల శీను, ప్రదీప్ ,కళ్యాణ్ సిద్ధులు,నాగరాజు తంతారపల్లి పాండు, మానుపాటి రాజు, బోదాసు, లింగం, గుండ్లపల్లి శీను, శివరాత్రి రాజు, కట్కూరి బాలకృష్ణ, చిల్లర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణములు,స హస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు,పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచారుల్యులు,నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,జోష్యు ల శ్రీరామచంద్రమూర్తి,బొర్రా రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్యతోపాటుపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్ట్ నేత మగ్దూం మొయినుద్దీన్ పేరుతో హుజూర్‌నగర్ పరిధిలో వెలసిన ఊరే మగ్దూంనగర్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



నిజాం పాలనలో కవిగా, కమ్యూనిస్టు నేతగా ప్రజల పక్షాన నిలబడి తన కలంతో, గళంతో నిజాం నిరంకుశ పరిపాలనను వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన గొప్ప నాయకుడు మగ్ధూం మొయినుద్దీన్ యాదిలో గుర్తుగా హుజూర్‌నగర్ పరిధిలో వెలసిన గ్రామమే మగ్దూంనగర్. హుజూర్‌నగర్ ప్రాంతంలో నాడు కమ్యూనిస్ట్ భావజా లంతో అనేక మంది నాయకులు నిజాం, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ప్రాంతం పాత తాలుకా హుజూర్‌నగర్ కాగా నాడు హుజూర్‌నగర్ మండలంలో ఒక చైతన్యవంతమైన గ్రామంగా ఈ ఊరిని గుర్తించి కమ్యూ న్యనిస్టపార్టీ నాయకులు ఆ పార్టీలో కీలకనేతగా, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన మగ్ధూం మొయినుద్దీన్ స్ఫూర్తితో మగ్దూంనగర్ గ్రామంగా పేరు వచ్చింది. మగ్దూం మొయినుద్దీన్ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. మగ్దూంమొయినుద్దీన్ అసలు పేరు అబూసయిద్ మహ్మద్ మగ్దూం మొయినుద్దీన్ ఖాద్రి. ఈయన 1908 ఫిబ్రవరి 4న నాటి హైద్రాబాద్ జిల్లా ఆంధోల్‌లో జన్మించారు. ఆ యన ఇస్లాం ఉపాధ్యాయ మత గురువులకు సంబంధించిన కుటుంబానికి చెందిన వారు. ఆయన పూర్వీకులు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవారు. వారి తాతల కాలంలో హైద్రాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. ఆయన తండ్రి గౌస్ మొయినుద్దీన్ నిజాం ప్రభుత్వంలో సూపరిండెంట్‌గా పని చేశారు. తన 6సంవత్స రాల వయసులో తండ్రి మరణించగా ఆయన బాబాయి బషీరుద్దీన్ వద్ద పెరిగారు. మొయినుద్దీన్‌కు విద్యార్థులు, పిల్లలపై ప్రత్యేక ప్రేమ ఉండేది. మగ్దూం మొయినుద్దీన్ 1934లో హైద్రాబా ద్ సిటీ కాలేజీలో ఉర్దు లెక్చరర్‌గా పని చేశారు. ఆయన హైద్రాబాద్‌లో ప్రోగ్రెసివ్ రైటర్స్ యూనియన్‌ను స్థాపించారు. 1930-40లలో స్టూడెంట్ యూనియన్‌ప్రారంభించారు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్ట్ పార్టీలో చేరి చండ్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ్‌బహుద్దూర్‌గౌడ్, హమీద్‌అలీ ఖాద్రిలతోకమ్యూనిస్ట ఉద్యమాలు నడిపారు. రైతుకు రొట్టెనివ్వని పొలం ఎందుకు కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని అనే ఇక్బాల్ కవితను ఎక్కువగా తన సంభాషణల్లో ఉపయోగించే వారు. హైద్రాబాద్‌లో అక్తర్ హుస్సేన్ రాయిపురి, సిబ్తె హసన్‌లతో కలిసి అభ్యుదయ రచయితల సంఘం స్థాపించారు. మగ్ధూమొయినుద్దీన్ పీలా దుశాల అనే పాట హాస్యోక్తులు చిందిస్తూ లయబద్ధంగాసాగే పాటతో నాడు హైద్రాబాద్‌లోని విద్యార్థి లోకాన్ని ఉత్తేజుతుల్ని చేసింది. ఆయన విద్యార్థులందరికీ ఆత్మీ యుడిగా ఉండేవారు. ఆయన రాసిన ఉర్దు కవితలను దాశరథి తెలుగులో అనువదించారు. సామ్యవాది అయిన బెర్నాడ్ షా నాటకాన్ని ఉర్దు అనువాదంతో రవీం ద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించగా ఆ నాటకాన్ని వీక్షించి మగ్దూంమొయినుదీ ్దన్‌ని ఆయన ఆత్మీయ అభినందన తెలిపారు. సొంత ఇల్లు లేని మగ్దూం మొయినుద్దీన్ ఎక్కువ కాలం మజీద్‌లోనే గడిపే వారు. సిపిఐ పార్టీ నాయకుడిగా ఆయన చేసిన సేవలకు పార్టీ మెచ్చి హైద్రాబాద్‌లోని రాష్ట్ర కాంా్యలయంకు ఆయన పేరే మగ్ధూం భవన్‌గా పెట్టడం జరిగింది. ఆయన రాసిన గజల్‌లు పాఠ్యాంశాల్లోను, సినిమాల్లోను ఉపయోగించారు. ఆయన గొప్ప కవియే కాకుండా నాటక కర్త, నటుడు. అలాగే కార్మిక నాయకుడు, కమ్యూనిస్టవాది. మగ్దూం మొయినుద్దీన్ హైద్రాబాద్ పట్టణంలో చారి ్మనార్ సిగరెట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, ఆల్విన్, షాబాజ్ సిమెంట్, ఎన్‌ఎస్‌ఆర్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటి, మున్సిపాల్టీ, బటన్ ఫ్యాక్టరీవంటి వందల కంపెనీలలోని కార్మిక సంఘాలకు ఆయన నాయకుడిగా కార్మిక హక్కు ల సంక్షేమం కోసం రేయనక, పగలనక కష్టపడి పని చేసిన గొప ్ప కార్మికనేత మగ్దూం మొయినుద్దీన్. అప్పటి నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ నుండి 1952లో శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1952-55 మధ్య కాలంలో చైనా, సోవియట్‌యూనియన్, తూర్పు యూరప్,ఆఫ్రికన్ దేశాల్లో కార్మిక నాయకునిగా అక్కడి నాయకు లతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. అలాగే 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత శాసనమండలికి ఎన్నికై 1969సంవత్స రం కన్నుమూసేంత వరకు కమ్యూనిస్ట్‌గానే ఆదర్శ భావాలు కలిగిన నేతగా ఎంతో మంది భావి కమ్యూనిస్ట్ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. నాటి రాష్ట్ర రాజకీయాల్లో ఆదర్శప్రాయులైన కమ్యూనిస్ట్ నేత మగ్దూం మొయినుద్దీన్ పేరును ఒకనాటి నల్లగొండ జిల్లా ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ పరిధిలో ఒక గ్రామానికి మగ్దూంనగర్ పేరు పెట్టడం ఎంతో గొప్ప విషయమని ఈ ప్రాంత కమ్యూనిస్ట్ నాయకులు చెపుతున్నారు.




# ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

*యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్ భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వామివారి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మండల శీను ఎర్రగుంట్ల శేఖర్ ,ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి మెరుగు మధు, సహాయ కార్యదర్శులు కుసుమరాజు, ఎక్కల దేవి భాస్కర్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

*తుర్కపల్లి , ఫిబ్రవరి 1 ప్రబాత వార్త*




తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నికిత, భార్గవి లు మాట్లాడుతూ బాలికలకు నెలసరి రుతుక్రమంలో వచ్చే సమస్యలు సంబంధించిన పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం సానిటరీ ఫ్యాట్స్ ను బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు

# సిసి కెమెరాల కోసం పోలీస్‌శాఖకు రూ.3 లక్షల 80 వేలు మై హోం విరాళం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ వారు గ్రామాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం కోసం శనివారం రూ.3 లక్షల 80 వేల చెకు ్కను ఎస్ఐ పరమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మై హోం జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావుతోపాటు పలువురు మైహోం అధికారులు పాల్గొన్నారు.

## దేవర పెట్టకు ఘన స్వాగతం పలికిన మండల యాదవులు.

*..నూతనకల్.. ఫిబ్రవరి 1 ప్రభాతవార్త..*

దురాజ్ పల్లి గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పెద్దగట్టు( గొల్ల గట్టు) జాతరను పురస్కరించుకొని కేసారం గ్రామం నుండి దేవర పెట్టెను సాంప్రదాయ బద్ధంగా తీసుకురావడం పూర్వకాలం నుంచి వస్తున్న ఆనవాయితీ కాగా పెద్దగట్టు జాతర ముగిసిన అనంతరం దేవరపెట్టెను బైకాని పూజారులు యాదవులకు సంబంధించిన పండుగలను చేసుకుంటూ చివరగా చీకటాయపాలెం గ్రామానికి చేరుకొని దేవర పెట్టెను అక్కడ ఉంచడం జరుగుతుందని,మరల పెద్దగట్టు జాతర నిర్వహించే సమయానికి తిరిగి కేసారం గ్రామానికి చేరుకోవడం, అక్కడ నుండి పెద్దగట్టు జాతరకు చేరుకోవడం అనాదికాల నుండి ఆనవాయితీగా వస్తుందని బైకాని పూజారులు తెలిపారు.కాగా చీకటాయపాలెం నుండి కేసారం గ్రామం వెళుతున్న సందర్భంగా మండల కేంద్రానికి దేవరపెట్టె రావడంతో మండల యాదవులు దేవరపెట్టకు ఘనస్వాగతం పలికి భాజా భజంత్రీలు,కోలాటాల నడుమ ఊరేగింపుగా తీసుకొని వెళ్లి భక్తిశ్రద్ధలతో కేసారం పంపించారు.దేవర పెట్టకు మండల కేంద్రంలో భక్త ప్రజలు నీళ్లను ఆరబోసి, కొబ్బరికాయలను కొట్టి,ధూప దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శపరిపాలన దినోత్సవం

*తుంగతుర్తి. ఫిబ్రవరి 1. ప్రభాతవార్త*




మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తోటి మిత్రులకు పాఠాలను బోధించారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఉపాధ్యాయులు అబ్బయ్య. ఎలిజబెత్. జిమెయిల్ షరీఫ్. షాహిదా. నాగయ్య. కల్పన.నివేదిత.యాదయ్య. అవిలేను.తదితరులు పాల్గొన్నారుఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలిఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకర వీడియో కాన్ఫరెన్స్లో సీఈవో సుదర్శన్ రెడ్డిఫోటో. వీడియో కాన్ఫరెన్స్ దృశ్యం(ప్లు03)ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ..రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతు సూర్యాపేట జిల్లాలో మొత్తం 2682 ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఉన్నారని. ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల కు జంబోబాక్సులు,పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ శ్రీనివాస రాజు , ఏఒ సుదర్శన్ రెడ్డి,వేణు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*నడిగూడెం(సూర్యాపేట)*



వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## పదోన్నతుల ఆర్డర్స్ అందజేసిన ఎసి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నందు పనిచేస్తున్న ఆరుగురు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ లభించింది. ఈ సందర్భంగా వారు ఎస్పీ నుండి ప్రమోషన్ ఆర్డర్ పత్రాలను అందుకున్నారు. ప్రమోషన్ పొందిన ఏఎస్ఐ లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తన కార్యాలయం నందు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, క్రమశిక్షణతో ఉంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. అనుభవాన్ని కొత్త వచ్చిన సిబ్బందికి నేర్పాలని కోరారు.పి.శ్రీనివాసులు మెళ్ళచెరువు పీఎస్, పి. మల్లయ్య మద్దిరాల పిఎస్, జే.శ్రీనివాసు కోదాడ రూరల్ పియస్, ఖయ్యూమ్ కోదాడ ట్రాఫిక్ శిఖి, నరేందర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ సూర్యాపేట, సిహెచ్. వెంకన్న సీసీఎస్ సూర్యాపేట.ఈ కార్యక్రమం నందు ఎస్పీ గారి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం పోలీసు సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌడ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ ఉన్నారు.

## క్రిమినల్ కేసు నమోదు

*మోతె.. ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.*

..జిల్లా కలెక్టర్ మరియు రాజస్వ మండల అధికారి ఆదేశానుసారం బిగత నెల 07.01.2025 నాడు మండలంలోని నామవారం గ్రామ శివారులో సర్వేనెంబర్ 607/1,607/2,608/3,701/2, 701/2/3 విస్తీర్ణం గల 7.10 ఎకరాల అక్రమ పోతీ చేయించుకున్న సదరు పట్టాదారుల పై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని తహసిల్దార్ శ్రీకాంత్ శనివారం తెలిపారు .

## ఘనంగా మార్కండేయ స్వామి జన్మదినోతవం

*..తుంగతుర్తి. ఫిబ్రవరి 1. ప్రభాతవార్త*



మండల కేంద్రంలో నీ పద్మశాలి మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన శ్రీ శ్రీ మార్కండేయ స్వామి జయంతి నీశనివారం పద్మశాలి భవన్ లో మార్కండేయ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో పద్మశాలి మార్కండేయ తుంగతుర్తి అధ్యక్షులు కోటా రామస్వామి, ఉపాధ్యక్షుడు ఎనగందుల గిరి, పెండెం మధుసూదన్, పెండెం వెంకన్న, పెండెం సత్యనారాయణ,ఏనగందుల సంజీవ, గూడూరి శ్రీనివాస్, రచ్చ చంద్రమోళి, గణేష్, జ్యోతి బస్, సాంబశివ, మధు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులకు ఒరిగిందేమీ లేదు

*. తుంగతుర్తి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులకు ఒరిగింది ఏమీ లేదని అది కార్పొరేట్,బడా వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది తప్పా... పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉండదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి అన్నారు.దేశాభివృద్ధికి వినియోగించుకోవాల్సిన బడ్జెట్ ను కేంద్రంలోని బీజేపీ.. తన స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.202526 బడ్జెట్ తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప,దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదంటూ వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ కల.. ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా.? కేంద్రం తన నిర్ణయాలను పునర్ సమీక్షించుకోవాలని కోరారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు.కేంద్రంలోని బీజేపీ కేవలం తన రాజకీయ అవసరాలు తీర్చుకునేందుకే బడ్జెట్ ప్రవేశపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.2024లో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,2025 బడ్జెట్ కేవలం ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కోసమే ప్రవేశపెట్టారని అన్నారు. బడ్జెట్ లో నిధులు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చడం లేదంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు 8 సీట్లల్లో బీజేపీ అభ్యర్థుల్ని గెలిపిస్తే.. నిధులు సాధించలేకపోయారన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి? ప్రశ్నించాల్సిన కాంగ్రెస్,బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని కామెంట్ చేశారు. కేంద్రం మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని విద్య ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపుమాపవచ్చు కానీ బడ్జెట్లో ప్రాధాన్యం లేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ లో తీవ్ర అన్యాయానికి గురి కావడమే కాకుండా అభివృద్ధి తిరోగమన దిశగా వెళుతుందన్నారు.

## రాంనగర్ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాంనగర్ 13వ వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి విన్నవించారు. ప్రధానంగా కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, విద్యుత్ స్తంభాలు సైతం సక్రమంగా లేవన్నారు. లోఓల్టేజి సమస్య వెంటాడుతుందన్నారు. సిసి రోడ్లు లేక వర్షాలు పడిన సమయంలో వీధులు నీటి కుంటలను తలపిస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం కాలనీ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



అఖిలపక్ష నాయకులు చెవ్వగోని వెంకటేశంగౌడ్, పాక చిరంజీవి, తూర్పునూరి మల్లేశం, చెరుకు అశోక్, తోర్పునూరి రవి, ఉష్కాగుల వెంకటేశం, కళ్లెం నాగరాజు, మొద్దుగుల రాకేష్, చెరుకు రాములు, ఉష్కాగుల బోస్‌గౌడ్, జాజుల భిక్షపతి, బొమ్మిరెడ్డి జీవన్‌రెడ్డి, తూర్పునూరి మల్లేశం, మార్గం శివ తదితరులున్నారు.

## సాగునీటి పైపులైన్‌కు గ్రీన్ సిగ్నల్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం గ్రామ రైతులకు సాగునీటి వసతి కోసం రైతులకు ఇచ్చిన మామీ మేరకు పనులు చేపట్టడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం లక్కారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు పిల్లాయిపల్లి కాలువ నుంచి పైపులైన్ ద్వారా లక్కారం లొద్దికుంటలోకి నీటిని మళ్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారుకలు ఆదేశాలు జారీ చేశారు. ఈ లొద్దికుంటలోకి నీరు చేరితో సుమారు 600 మంది రైతులకు చెందిన 3 వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. పనులను



చేపట్టడం కోసం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాశం సంజయ్‌బాబు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, నర్సి రెడ్డి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## వరంగల్ బీసీ గర్జన సభను జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వరంగల్ లో నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిని బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులల్లో తొగట సంఘ ప్రత్యేక కార్పోరేషన్ కు ఈ భారీ బహిరంగ సభ ఒక మంచి అవకాశం కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మనకంటూ ఒక స్థానం ఏర్పడుతుందని, అన్ని రాజకీయ పార్టీలు మనని గుర్తిస్తాయని, అప్పుడే ప్రభుత్వ ద్వారా మనకు రావాల్సిన హక్కులు విధులను సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి తొగుట కులస్తులు విధిగా హాజరుకావాలని కోరారు.

## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ఆత్మకూరు (ఎం) ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



మండలంలోని కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భాషబోయిన నరసమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకులు ఉప్పల నరసింహ, కూరెల్ల రమేష్, మండల విభజన విభాగం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్ , గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్ , విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, సాంస్క ృతి కార్యక్రమం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి, మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ , మండల నాయకులు భాషబోయిన యాదమల్లయ్య, ఐలయ్య గ్రామ నాయకులు భాష బోయిన శంకరయ్య, కన్నెబోయిన శంకరయ్య, హనుమంతుల కుమార్, రమేష్ , నిమ్మల రవి, ఉప్పల మహేష్, బెజ్జంకి బ్రహ్మాచారి, భాషబోయిన చంద్రయ్య, జన్నయ్య, యాదగిరి, ఐలయ్య, మత్స్యగిరి, బోయిని మచ్చ గిరి, భాషబొయిన ఎల్లయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక చేయూత

*వలిగొండ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



మండలంలోని అరూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సుంకి శాల పరమేశం మృతిచెందగా శనివారం అతని కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి ఓదార్చి అంత్యక్రియల ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య గూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి తుమ్మల సంతోష్ కుమార్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ, మచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడితల లక్ష్మయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి నాగరాజు, వెలిమినేటి సంతోష్, బత్తిని వెంకటేశం, కొయ్యు గురి మధు, మీసాల మత్స్యగిరి, మహేష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:*

ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సృజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జూలకంటి అప్పారెడ్డి శనివారం సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో యాజ మాన్యాలు దిక్కుతోచని పరిస్థితు లలో కళాశాల నిర్వహించలేక పోతున్నామన్నారు. అటు విద్యార్థుల భవిష్యత్తును కళాశాల యజమాన్యాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేసే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు. ఆయన వెంట అధ్యాపకులు తదితరులు ఉన్నారు




## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ మీడియా, సోషల్ మీడియా కన్వీనర్‌గా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ నియమితులయ్యారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గాంధీ భవన్‌లో ఈ నెల 4న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భను చిట్, జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్లావరు తదితరులు ముఖ్య అతిధిగా హాజరౌతున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో యువజన కాంగ్రెస్ మండల, నియోజవకర్గం, జిల్లా కమిటీల ప్రతినిధులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుకు ఆత్మీయ సన్మానం

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ఐదు సంవత్స రాల పదవీకాలం ప్రజాప్రతి నిధిగా పూర్తి చేసుకున్న సంద ర్భంగా శనివారం హుజూర్ నగర్లో బిఆర్ఎస్ పట్టణ పార్టీ పక్షాన ఆ పార్టీ నాయకులు పూలమాలలు శాలువాలతో ఆత్మీయ ఘన సన్మానంను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్య దర్శి బెల్లంకొండ అమర్, పట్టణ నాయకులు ములకలపల్లి రాంబాబులు మాట్లాడుతూ హుజూర్ నగర్ లో గత మున్సిపల్ ఎన్నికల్లో 19 మంది టిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడి గెలిచి తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధికారం పోగానే కౌన్సిలర్లంతా స్వార్థం తో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని అన్నారు. ఎంతోమంది పార్టీ మారిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు గ పార్టీ నే పరమావధిగా భావించి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగి నేటికి ప్రజాప్రతినిధిగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతోపాటు ఈ ప్రాంతంలో పార్టీని కాపాడు కుంటూ పార్టీ కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారని అన్నారు. అలాగే ప్రజల్లో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలమన్ననను పొందిన జక్కుల నాగేశ్వరావు గారు మరల మంచి ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తు న్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జడ అంజి యాదవ్, లక్క వెంకన్న, కస్తాల రామ కృష్ణ, శీలం వెంకీ, చంద్రమోళి, గొబ్బి రాము, శ్రీనివాస చారి, సాయి, అఖిల్, అన్ను, నాగరా జు, అమరబోయిన నాగరాజు, రాజశేఖర్ చారి, సుందర్ రావు, నరసింహారావు, నరసింహ, మహిళా కార్యకర్తలు, రత్నశ్రీ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ సేవలు అభినదనీయం

*చిట్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



లైన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని నాగరాజు అన న్నారు. శనివారం మండల కేంద్ర ంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల త్రో బాల్ ఎంపికకు విచ్చేసిన క్రీడాకారులకు గ్రీన్ గ్రో హైస్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ల పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించి గ్రామాలు, పట్టణాల నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవ రెడ్డి, కర్నాకర్, సతీష్, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ సమావేశం

మోత్కూర్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎల్ ఎన్ గార్డెన్ సోమవారం నిర్వహించినట్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు వల్లంబట్ల పూర్ణచందర్ రావు తెలిపారు శనివారం మోత్కూర్ మున్సి పాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 9 మండల ల మండల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తో పాటు ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నగర్ గారి ప్రీతంకు మరియు ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డికి సన్మాన కార్యక్రమం ఆయన తెలిపారు ఈ సమావేశంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులకు గ్రామ శాఖ అధ్యక్షులకు పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారుయూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎన్నికల్లో గెలిచిన అధ్యక్ష మరియు కమిటీలోకి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది కావున నియోజకవర్గంలోని 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, లీశిశి లు, లీశిగిది లు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, విలీగీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, ,విగిగిది, మైనార్టీ



విభాగం, లీది సెల్, లీగి సెల్, వీతీది విభాగం, మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నియోజకవర్గం లో రాజకీయ పరిస్థితులు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే అంశాలపై చర్చించనున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, గూడెపు పాండు, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య రాచకొండ రమేష్ కారు పోతుల వెంకన్న వల్లంబట్ల రవీంద్రరావు బైరెడ్డి సందీప్ రెడ్డి జంగా సురేష్ మారిశెట్టి మల్లేష్ ఆలకుంట శ్రీను బుష్పాకులు పాల్గొన్నారు....

# తుంగతుర్తి నియోజకవర్గం పై దృష్టి సారించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ జనవరి 31 ప్రభాతవార్త.

తుంగతుర్తి నియోజకవర్గం లో గత కొద్ది రోజులుగా పలు మండలాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై వ్యతిరేక వ్యక్తం చేస్తుండడంతో మాజీ మంత్రి ఆర్ దామోదర్ రెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ చీఫ్ బీర్ల ఐలయ్య మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మోత్కూర్ అడ్డగూడూర్ తిరుమలగిరి శాలిగౌరారం నాగారం మద్దిరాల అర్వపల్లి మండలాలు నాయకులతో కలిసి తీవ్రంగా చర్చిస్తున్నారు గత కొద్ది రోజులుగా ఇందిరమ్మ కమిటీల నుండి మొదలు పెడితే పార్టీలో జరుగుతున్న పరిణామాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలలో మండల కమిటీలు గ్రామ శాఖ కమిటీలతో సంప్రదించకుండా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో విభేదిస్తూ కొత్తవారికి తనకు అనుకూలమైన వారికి పెద్దపీట వేస్తుండడంతో నియోజకవర్గంలో లోని మోత్కూర్ అడ్డగూడూర్ అర్వపల్లి మండలాలలో వ్యతిరేక సెగలు మొదలయ్యాయి తుంగతుర్తి నియోజకవర్గానికి మొదటి నుండి అండగా ఉంటున్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులకు వ్యతిరేకంగా పనిచేయటమే కారణమని పలువురు ప్రభాతవార్తతో తెలిపారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అన్యం సంజీవరెడ్డి ఇంటికి రాష్ట్ర భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తున్నాడు అని తెలిసి కూడా మందుల సామేలు అక్కడ ఉండకుండా వెళ్లిపోవడం చర్చనీయాశంగా మారింది మోత్కూర్ అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ లింగయ్య రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి విశ్వసనీ అనుచరులు వారికి కూడా సమాచారం ఇవ్వకుండానే గ్రామాల్లో పర్యటించడం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి కోపం తెప్పించడమే ప్రధాన కారణమని ఆయన అనుచరులు తెలిపారు అంతేకాకుండా కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించిన బలపరిచిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైల సోమిరెడ్డిని గాంధీభవన్లోనే తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వ్యతిరేకించడం పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని వాదన బలంగా వినబడుతుంది మోత్కూర్ మండల కేంద్రంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాకను కూడా వ్యతిరేకించి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయకుండా వాయిదా వేశారు దీనితో నివురు గప్పిన నిప్పులా తుంగతుర్తి శాసనసభ్యులు తీవ్రత వ్యతిరేకత కనిపిస్తుంది పలుమార్లు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ముఖ్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రభుత్వ చీఫ్ బీర్ల ఐలయ్యకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కలిసి వివరించారు జరుగుతున్న పరిణామాలు గ్రహించిన జిల్లా మంత్రులతో మమేకమై అందర్నీ కలుపుకొని నియోజకవర్గంలో బలంగా ఉన్న కాంగ్రెస్ ను బతికించాల్సిందిగా కార్యకర్తలు కోరుతున్నారు జరుగుతున్న పరిణామాలు రాష్ట్ర జిల్లాకు సంబంధించిన నాయకులతో మందుల సామెల్ విభేదించడం ఎంతవరకు దారితీస్తుందోనని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు

# రాజపేట మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.



రాజాపేట గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు జరిగాయి. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పద్మశాలి జెండా ఆవిష్కరణ కార్యక్రమం దేవస్థానం చైర్మన్ ఆడెపు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆలయంలో గణపతి పూజ, లింగాభిషేకం, రుద్రాభిషేకం, శ్రీ భక్త మార్కండేయ జయంతి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఆడెపు లక్ష్మీనారాయణ, సంఘం అధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, ఆడెపు రామకృష్ణయ్య, ఆడెపు పాండరి, చింప నారాయణ, ఆడెపు గణేష్, ఆడెపు శేఖర్,పొట్ట బత్తిని, వెంకటేశం, నరహరి, సకినాల చిరంజీవులు, చిన్నం సంతోష్, సకినాల ఉపేందర్, సకినాల శ్రీనివాసులు, చిన్నం వెంకటరమణ, చిన్నం చంద్రశేఖర్,ఆడెపు ఉపేందర్, పొట్ట బత్తిని చంద్రమౌళి, వెంకటేశం, ఉపేందర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. బేగంపేట గ్రామంలో భక్త మార్కండేయ మందిరంలో మార్కండేయుని పూజలు అభిషేకాలు అష్టోత్తర నామాలు భక్త మార్కండేయునికి పద్మశాలి కులస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట మాజీ ఎంపీటీసీ రచయిత భోగ హరి మహాశివుడి వరప్రసాదం చే మార్కండేయ మహర్షి చిరంజీవిగా పద్మశాలీల ఆరాధ్య దైవముగా అజరామమైన కీర్తి నుండి పద్మశాలీయులచే నిత్య పూజలు అందుకొనుచున్నాడని వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెంట గోపాలు, పెంట ఆంజనేయులు, భోగ కమలాకర్, చెడదీపు సిద్దు, వెంగళదాసు రామచంద్రం, పెంట కృష్ణారి, వెంగళ దాసు సత్యం, తిర్రిపు రామస్వామి, చెడుదీపు అంబాబాయి, భోగ వసంత, దీపు శ్రావణి, తులసి, మానస, నల్ల చంద్రకళ, చెడుదీపు కవిత, ఉమా భారతమ్మ, పూజారులు నల్ల విష్ణు చెడుదీపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. చల్లూరు గ్రామంలో ఘనంగా మార్కండేయస్వామి మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. పద్మశాలి కుల ఆరాధ్య దైవమైన మార్కండేయ స్వామి మహర్షి జయంతి పురస్కరించుకొని స్వామి వారిని పల్లకిలోఅలంకరణ చేసి భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు చేసారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు . ఈ కార్యక్రమం లో చల్లూరు పద్మశాలి కులబంధువులు పాలుగొన్నారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి కుల పెద్దలు సామల. రాజయ్య, పెంట. లక్ష్మినర్సయ్య, మాజీ సర్పంచులు గణపురం. మార్కండేయ, మహేశ్వరం. మల్లేశం, మాజీ తాజా ఉపసర్పంచ్. బింగి. శ్రీనివాస్, గణపురం. రాములు, సత్యనారాయణ,శ్రీకాంత్,మహేశ్వరం. సిద్దులు, సుధాకర్, ఆంజనేయులు,బిల్ల. లాలయ్య, పెంట. శ్రీహరి, శ్రీను,సామల. సిద్దులు,గణపురం. మహేందర్, ఈశ్వరయ్య, సుధాకర్, చెంద్రమౌళి, చెక్రపాణి,రామనాదం, భావనందం, పెంట. నాగభూషణం, బాబు,భాస్కర్,మహేశ్వరం. దయాకర్ లు పాల్గొన్నారు... శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం రఘునాథపురం లో శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా సంఘం ఆవరణలో పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. గ్రామములో పద్మశాలి కులబాంధవులు మార్కండేయని నామస్మరణతో పుర విధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ మార్కండేయ మహర్షి పూజ కార్యక్రమములు అధ్యక్షుడు బింగి బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కులబాంధవుల సహాయ సహకారములతో చేసారు

## 3న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

అడ్డగూడూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



ఈనెల 3న మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆపార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్రరావు తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా, నియోజకవర్గంలో నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అంశాల పట్ల చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఇటీవల డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన పైళ్ళ సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులకు సన్మానం నిర్వహిస్తామని తెలిపారు. మాజీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు నారగోని అంజయ్య, రాచకొండ రమేష్, కడారి రమేష్, గూడెపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, పూలపల్లి సోమిరెడ్డి, చెడే మహేందర్, బైరెడ్డి సందీప్ రెడ్డి, మారిశెట్టి మల్లేష్, కప్పల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల దరఖాస్తుల గడువు పొడిగింపు

అడ్డగూడూరు, ఫిబ్రవరి 01 ప్రభాత వార్త:

ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో202425 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 6వ తేదీ గడువు పొడగించినట్లు అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ వీణా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

## నమిల చెరువులో వంటావార్పు తో జె. ఎ. సి. నిరసన

రాజాపేట, ఫిబ్రవరి 1



కాలేశ్వరం 15వ, ప్రాజెక్టు ద్వారా రాజపేట మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రాజపేట మండల రైతు జెఎసి ఆధ్వర్యంలో శనివారం రాజపేట మండలం నమిల చెరువులో వంట వార్పు కార్యక్రమం చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. మండల జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కాయితీ బాల్ రెడ్డి , ఆత్మ చైర్మన్ మేక వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి మండల అధ్యక్షుడు మేక రమేష్, రేణిగుంట శేఖర్ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, శంకర్, అంకతి వెంకటేష్, ఆకిరెడ్డి నరసయ్య , బోయిని తిరుపతి, మెండు భగవాన్ రెడ్డి, బుడిగజంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు, ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి

.. ఆలేరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అధ్యాపకులు కృషి చేయాలని, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కోరిక మేరకు, టేబుళ్లు, కుర్చీలు, ఫర్నీచర్ కొనుగోలు కొరకు రూ.20వేలతన సొంత నిధులు ఆర్థికసాయంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలో మొక్కల పెంపకం, గ్రీనరీ ఏర్పాటు అత్యవసరమన్నారు. తను ప్రత్యేక దృష్టితో మొక్కలు నాటుతున్నప్పటికీ సంరక్షణపై దృష్టి సారించడం లేదని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాలకు చేరిన పోలింగ్ సామాగ్రి

**ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో నిమగ్నమైన అధికారులు**

**ప్రభుత్వ ప్రకటన పైనే నేతల దృష్టి ఆశావాల్లో పెరుగుతున్న ఉత్కంఠ**

**జిల్లాలో పూర్తయిన బ్యాలెట్ పేపర్ల ముద్రపోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపులు**

*భువనగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోటీ చేయాలనే ఉవ్విళ్లూరుతున్న ఆశావాహులో రిజర్వేషన్ల ప్రకటన ఉత్కంఠత ఒకింత గందరగోళానికి గురిచేస్తుంది .ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ప్రక్రియను పూర్తి చేయాలంటూ మోఖికంగా ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు జిల్లా అధికార యంత్రంగాన్నీ అప్రమత్తం చేశారు .ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ రూపొందించిన పోలింగ్ కేంద్రాల నిర్వహణ సామాగ్రిని జిల్లా కేంద్రాలకు పంపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1749 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు .అందులో నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలకు 31 ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలకు, 350 ఎంపీటీసి స్థానాలకు, అదే సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలకు 23 ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలకు, 235 ఎంపిటిసి స్థానాలకు ,అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామ పంచాయతీల గాను 17 ఎంపీపీ ,జడ్పిటిసి స్థానాలకు, 117 ఎంపిటి సి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తును పూర్తి చేస్తున్నారు. కాగా ప్రతి మండల పరిషత్ పరిధిలో ఐదు ఎంపిటిసి స్థానాలు కచ్చితంగా ఉండాలని ఎన్నికల సంఘం నిర్ణయించడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూరు మండల పరిషత్ కార్యాలయం పరిధిలో మరో ఎంపిటిసి స్థానం పెరగనుంది .అధికారికంగా ఈ నెల మూడున అధికారులు ప్రకటించనున్నారు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకటి రెండు స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 72 జడ్పిటి స్థానాలకు, 762 ఎంపీ స్థానాలకు, 1749 గ్రామపంచాయతీ స్థానాలకు ఎన్నికల నిర్వహించినందుకు కావలసిన బ్యాలెట్ ముద్రణ పేపర్లను ముద్రించడం పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సామాగ్రిని జిల్లా కేంద్రాలకు ఎన్నికల అధికారులు ప్రత్యేక వాహనాల్లో చేరవేశారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో ఎన్నికల సంఘం అధికారులు జిల్లా స్థాయి అధికారులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులకు గాను 30 గుర్తులు, వార్డు సభ్యులుగా పోటీ చేసే 20 మంది అభ్యర్థుల వరకు నమూనా బ్యాలెట్ గుర్తులను ఎన్నికల సంఘం జారీ చేయడంతో గుర్తులకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రం ముద్రణ కార్యక్రమాన్ని పూర్తిచేశారు .యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను శరవేగంతో అధికారులు పూర్తి చేస్తున్నారు ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మరో ఏడు గ్రామ పంచాయతీలను నూతనంగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేయడంతో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 428 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించే కార్యక్రమాన్ని అధికారులు వేగం పెంచారు ..జిల్లా వ్యాప్తంగా పెరిగే గ్రామ పంచాయతీలన్నీ ఆలేరు నియోజకవర్గం పరిధిలోనేఉన్నాయి. అందులో ఆలేరు మండల పరిధిలోని బైరాన్ నగర్ ,సాయి గూడెం, బొమ్మలరామా రం మండలంలోని కాజీపేట ,మోటకొండూరు మండలంలోని ఆబీదాడ నగర్ ,పెద్ద బావి ,తుర్కపల్లి మండలంలోని గుజ్జవానికుంట తండా, ఇందిరానగర్ గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ప్రభుత్వం గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ కావడంతో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈ గ్రామాలకు నూతన సర్పంచులు ఎన్నిక కానున్నారు


# ఉత్సవాలకు ముస్తాబవుతున్న చెర్వుగట్టు

*నార్కట్‌పల్లి ,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 2025 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 2 నుండి 9 వరకు జరుగనున్న నేపధ్యంలో ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు సూచనలను అందజేస్తున్నారు.లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లను చేయిస్తున్నారు.జిల్లాకే తలమానికంగా ఉన్న చెర్వుగట్టు క్షేత్రం భక్తుల కొంగుబంగారంగా నిలుస్తుంది.స్వామి వారిని దర్శించుకోడానికి నిత్యం జిల్లా నలుమూలలనుండే కాకుండా అనేక ప్రాంతాలనుండి కూడా భక్తులు విచ్చేస్తారు.అటువంటిది బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాదిగా భక్తులు విచ్చేయనున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచనలను అందిజేశారు.ఏర్పాట్ల సమీక్షలో భాగంగా శనివారం చెర్వుగట్టు క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు మరియు కళ్యాణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్.పి.శరత్ చంద్ర పవార్‌తో కలిసి పరిశీలించారు.దేవస్థానం గట్టుకింద పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.పార్కింగ్ చేసే వాహనాల వద్ద భక్తులకు మంచి నీరు, టాయిలెట్లు,పారిశుద్ధ్యం,లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని,పోలీసు ఇతర శాఖల సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు.ఆర్టిసి వాహనాలు నిలిపేందుకు అలైటింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని,పార్కింగ్ వద్ద సైనేజి బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపైన తిను బండారాల మరియు ఇతర దుకాణాలను ఒకే చోట ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం గుట్టపైన కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించి అదికారులకు కలెక్టర్,ఎస్పి.సూచనలు చేశారు.కళ్యాణోత్సవానికి విఐపిల

ఈ పుణ్యక్షేత్రానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అమావాస్య మరియు బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక బస్సులు అంతే కాకుండా ప్రతి రోజు నార్కట్‌పల్లి- నల్లగొండ వయా చెర్వుగట్టు బస్సులను ఆర్‌టిసి నడుపుతుంది.క్షేత్రానికి పెరుగుతున్న ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ కులాలకు సంబంధించి ఆయా వర్గాల వారి కోసం ప్రత్యేక నిత్యాన్నదాన సత్రాలు మరియు వసతి గృహాలను నిర్మించేందుకు పలు సంఘాలవారు ముందుకు వస్తున్నారు.ఈ క్షేత్రంలో మొట్టమొదలు నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం ఆర్య వైశ్యులు పూనుకుని స్వామి దర్శనానికి వచ్చే ఆర్య వైశ్య భక్తుల సౌకర్యార్థం రెండు అన్నదాన మరియు వసతి గృహ సత్రాలను ఏర్పాటు చేశారు.నూతనంగా ఏర్పడిన నల్లగొండ జిల్లాలోనే అతి పెద్ద పురాతన శైవక్షేత్రం చెర్వుగట్టు .



## బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు:

అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని అప్రమత్తం చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా, భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయాలు కల్పించారు.దాదాపు 10-12 లక్షల మంది భక్తులు ఈ సారి బ్రహ్మోత్సవాలలో చెర్వుగట్టుకు వస్తారన్న అంచనాతో ప్రసాదాలు, మౌళిక వసతులను, భక్తులు గుట్టపై సేదతీరేందుకు షెడ్లను నిర్మించడంతో పాటు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం, సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు.భక్తులకు ప్రసాదాల కొరత ఉండకుండా లడ్డూలను తయారు చేసి ఉంచనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చెర్వుగట్టు క్షేత్రానికి సమీపంలోనే పార్కింగ్ పాయింట్లు, స్వామి వారి కళ్యాణ మండపాన్ని విద్యుత్ కాంతుల ధగధగలతో శోభాయమానంగా తీర్చిదిద్దడం వంటి పనులు శరవేగంగా సాగుతున్నాయి.కళ్యాణ ఘట్టంలో మరో విశేషం



శివసత్తుల విన్యాసాలు. సుదూర ప్రాంతాలనుండి కూడా శివసత్తులు ఇక్కడికి వచ్చి స్వామి వారిని కొలిచి తమ విన్యాసాలను ప్రదర్శిస్తారు. అగ్నిగుండాలు, వాహనసేవలు,గ్రామోత్సవాలతో ఉత్సవ శోభ మరింతగా పెరుతుంది.బ్రహ్మోత్సవాల సందర్భంగా చెర్వుగట్టు రామలింగేశ్వరుని ఆలయం, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సుందర వర్ణాలతో,విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు.

## అధికారుల పర్యవేక్షణ

జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి కూడా అసంఖ్యాక భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు, స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఇక్కడికి తరలి వస్తుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఎస్‌పి శివరాం రెడ్డి, ఆర్‌డిఓ, డిఎస్‌ఓలు, దేవాదాయ శాఖ నేతృత్వంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.కలెక్టర్ ఇలాత్రిపాఠి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తిగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు.

## దేవాలయ కార్యనిర్వహణాధికారిణి : ఎస్.నవీన్

బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తుల కొరకు అన్ని మౌళిక వసతులను, గదులను, ప్రసాదాలను ముందస్తుగానే ఏర్పాటు చేశామని, ఇతర దేవాలయాలనుండి డిప్యుటేషన్‌పై కూడా సిబ్బందిని రప్పించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని దేవాలయ కార్యనిర్వణాధికారి వివరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించాలని కోరారు.పుష్కరిణిలో స్నానాలు అచరిండంలో ఇబ్బందులు తలెత్తకుండా షవర్లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.బ్రహ్మోత్సవాల ప్రచారం కోసం ప్రచార రధాలు కూడా అన్ని గ్రామాలలో తిరుగుతున్నాయని అన్నారు.భక్తుల కొరకు దేవాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ దాతృత్వాన్ని ప్రదర్శించి కార్యక్రమ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.